వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
శుక్రవారం 25, ఆగష్టు , 2023 16 పేజీలు

## సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి



16లో.. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

## రణరంగాన్ని తలపించిన హనుమకొండ
# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం



2 లో..

బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తల పరస్పర దాడులు

గాయాలపాలై అస్వస్థతకు గురైన రావు పద్మ

నాపై హత్యకు కుట్ర కేశారు... రాకేష్‌రెడ్డి

**హనుమకొండ- ప్రభాతవార్త**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ క్యాంపు కార్యాలయాన్ని బిజెపి నాయకులు గురువారం ముట్టడించి ధర్నాకు పిలుపునివ్వగా క్యాంపు కార్యాలయం వద్ద పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, కేసిఆర్ ఇచ్చిన హామీలను అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ముట్టడి చేపట్టగా తెల్లవారు జామున నుండే రావు పద్మని హౌజ్ అరెస్టు చేశారు. అదేవిధంగా నగర వ్యాప్తంగా బిజెపి కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలను పోలీసులకు తోపులాట జరిగి ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

మహిళలు పారిశ్రామికంగా ఎదగాలన్నదే
## ప్రభుత్వ లక్ష్యం



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి, ఆగస్టు 24, ప్రభాతవార్త : మహిళలు పారిశ్రామికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలకేంద్రంలో జరిగిన పాలకుర్తిలోని గ్రామైక్య సంఘాల మహాసభలు సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్ రావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మహిళలు దేశానికి ఆదర్శం అని, దేశంలో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేస్తున్నది మన మహిళలేనని, మన రాష్ట్రంలో లాగా దేశంలో

2లో..

## అటుకులుబుక్కి బతికినోడు లక్షకోట్లకు అధిపతి ఎలా అయ్యాడు



2లో..

సీఎం కేసీఆర్ డబ్బును మద్యాన్ని నమ్ముకున్నాడు

ఎన్‌కౌంటర్ల సృష్టికర్త కడియం శ్రీహరి

కేసీఆర్ కంటే ఎక్కువ నియంత

జర్నలిస్టులకు ఇండ్లు ఇవ్వని కేసీఆర్

ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, రఘునందన్‌రావు

స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త : సీఎం కేసీఆర్ డబ్బును మద్యాన్ని నమ్ముకున్నాడని బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ విమర్శించారు. గురువారం డివిజన్‌కేంద్రంలోని సిరిపురం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బూత్‌మేళా కార్యక్రమానికి 19 ఎస్సీ నియోజకవర్గాల కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి

## వైద్యుల నిర్లక్ష్యంతోనే శిశువు మృతి

శిశువు తండ్రి చంద్రశేఖర్ ఆరోపణ



2లో..

# రణరంగాన్ని తలపించిన హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి..)

కేసిఆర్ పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇస్తామని ఎన్నికల ముందు హామి ఇచ్చి ఓట్లు వేయించుకొని ఎన్నికల తర్వాత ఇళ్లలు ఇవ్వలేదు. ఎన్నో మాయ మాటలు చెప్పి అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. గత మూడు పర్యాయాలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న దాస్యం వినయ్‌భాస్కర్ ఒక పేదవాడికి ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే అబద్దపు హామీలు ఇస్తూ, రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి శ్రేణులపై పోలీసులు, బిఆర్ఎస్ మూకల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని శాంతియుతంగా ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుల ముందు ధర్నాకి పిలుపు ఇస్తే పోలీసులు ఇంతటి నిర్భందాలు అణిచివేతలు చేయడం, బిజెపి నాయకులపై విరుచుకు పడడం బాదాకరమన్నారు. పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ఈ పోరంబోకు ప్రభుత్వ భూములను అమ్ముతూ ప్రశ్నించిన వారిపై అధికార మదం చూపెడుతుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు రాజభవనాలు నిర్మించుకొని.. పేద ప్రజలను పురిగుడిసెలలో మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చండి అని ప్రజాస్వామ్యయుతంగా అడగడమే నేరమా అని ప్రశ్నించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ఈ పిరికిపంద పాలన ఎన్నాలు చేస్తావు కేసిఆర్ అన్నారు. పక్క రాష్ట్రాలు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా లక్షలాది ఇల్లు కడుతుంటే స్వయం ప్రకటిత మేధావితనంతో తెలంగాణ ప్రజలను సంక్షేమానికి కేసిఆర్ దూరం చేస్తున్నాడన్నారు. పోలీసులు ఓవైపు నిర్భందాలు చేస్తున్న గాయపడుతున్న ప్రజల కోసం బిజెపి నాయకులు, ముఖ్యమంత్రి కేసిఆర్ తన అహంకార వైఖరిని వెంటనే వీడి పేదలకు ఇచ్చిన హామీలను ఇచ్చిన హమీలను అన్ని నెరవేర్చకుంటే బిజెపి చేతిలో ప్రతిఘటన తప్పదన్నారు. ప్రజలకు డబుల్‌బెడ్‌రూం ఇండు ఇచ్చే వరకు మా పోరాటాలు ఆగదు. అర్హులందరికి ఇండ్లు ఇచ్చే వరకు ఎమ్మెల్యేను అడ్డుకుంటామన్నారు.

**నాపై హత్యకు కుట్ర చేశాడు: రాకేష్‌రెడ్డి**

వినయ్‌భాస్కర్ మా నాయకులు, కార్యకర్తల రక్తం కళ్ల చూశాడు ఈ ముట్టడి నిన్ను, నీ అధికార మదాన్ని మట్టుబెట్టడానికే అని నాపై హత్యకు కుట్ర చేశాడని బిజెపి రాష్ట్ర అధికారి ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. బిజెపి కార్యకర్తలు క్యాంపు కార్యాలయానికి పెద్దమొత్తంలో చేరుకోగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు వినయ్‌భాస్కర్ అనుచరులు జెండాలు తొడిగిన కర్రలు, రాళ్లతో బిజెపి కార్యకర్తలు, రాకేష్‌రెడ్డి అనుచరులపై దాడిచేశారన్నారు. పరస్పర దాడుల్లో బిజెపి కార్యకర్తలు శ్రావణ్‌యాదవ్, రాజేష్, గణష్ట్రే, నాగరాజుల తలలు పగిలికి రక్తస్రావం అయిందన్నారు. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ముట్టడి వినయ్‌భాస్కర్ అధికార మదాన్ని మట్టుబెట్టడానికే అన్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ఎవరికి ఏ బాషలో సమాధానం చెప్పాలో అలాగే చెప్తామన్నారు. రౌడీ రాజకీయాలను రూపుమాపడానికే మేమున్నామన్నారు. మా పోరాటం పేద ప్రజల కోసం ఈ పోరాటంలో మేం చావడానికైనా సిద్దమన్నారు. వినయ్‌భాస్కర్ ఉడుత ఊపులకు బయపడేది లేదన్నారు.





# అటుకులుబుక్కి బతికినోడు లక్షకోట్లకు అధిపతి ఎలాఅయ్యాడు

(మొదటి పేజీ తరువాయి..)

అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, రఘునందన్‌రావు, కర్ణాటక ఎమ్మెల్యే ఎంఆర్.పాటిల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ నాయకులనే వారు ప్రజలు చేస్తేనే నాయకులు అవుతారని అన్నారు. కడియం శ్రీహరిని తెలంగాణ ఉద్యమంలో మట్టికరిపించామని పేర్కొన్నారు. కేసీఆర్‌ను ఎదురించి మాట్లాడే ధైర్యం ఏ ఒక్క మంత్రికి, ఎమ్మెల్యేకు లేదని ఎద్దేవా చేశారు. సలహాలు వినకుండా డబుల్‌బెడ్ ఇండ్ల జీవో ఇచ్చాడని మాటలకు చేతలకు సంబంధం లేని వ్యక్తి కేసీఆర్ అని ధ్వజమెత్తారు. అటుకులు బుక్కి ఉపాసమున్న కేసీఆర్ ఇంత తక్కువ కాలంలో లక్ష కోట్లకు అధిపతి ఎలా అయ్యాడని ప్రశ్నించారు. ఇప్పుడు ఎన్నికల కోసం నియోజకవర్గానికి 30కోట్లు నిల్వపెట్టానని అంటున్నాడు అదంతా రాష్ట్ర ప్రజల సొమ్మేనని తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో ప్రపంచపటంలో మనదేశ కీర్తిని చాటారని పేర్కొన్నారు. కేసీఆర్ మంత్రి వర్గంలో మాదిగలకు స్థానం లేదన్నారు. టికెట్ల విషయంలో బీసీలకు తక్కువస్థానాలు అందులో ముదిరాజులకు ఒక్కటికూడా లేదని అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో అన్నివర్గాలకు సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అభయర్థిని గెలిపించాలని ఆయన కోరారు.

**– కడియం శ్రీహరి ఓడిపోవడం కొత్తకాదు..: ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

కడియం శ్రీహరి ఓడిపోవుడు కొత్తకాదని.. మనం జై తెలంగాణ అంటే కడియం శ్రీహరి నై తెలంగాణ అన్నారని పేర్కొన్నారు. 1994నుంచి ఎన్‌కౌంటర్ల సృష్టికర్తగా పేరుపొందాడని విమర్శించారు. విద్యాశాఖ మంత్రిగా నియోజకవర్గానికి డిగ్రి కాలేజీ తేలేదని, ప్రైవేటు కళాశాలకు అనుమతులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ వరంగల్‌కు వచ్చినప్పుడు జర్నలిస్టులకు డబుల్‌బెడ్ ఇండ్లు ఇస్తానని చెప్పి ఇవ్వలేదని విమర్శించారు. కడియం మాయ మాటలకు మోసపోవద్దని, కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలంటే కడియంను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె విజయరామారావు, నియోజకవర్గ ఇన్‌చార్జి కపిలవాయి దిలీప్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేశ్, ఉడుగుల రమేష్, రాష్ట్ర నాయకులు చింత సాంబమూరినత, ఇనుగాల యుగేందర్‌రెడ్డి, చిలుక విజయరావు, బొజ్జపల్లి సుభాష్ పాల్గొన్నారు.





# మహిళలు పారిశ్రామికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

ఎక్కడా మహిళలు ఆర్థికంగా ఎదగలేదని, మిగతా రాష్ట్రాలలో పరిస్థితులు మరింత అధ్వాన్నంగా ఉన్నాయని, కాంగ్రెస్, బీజేపీ పాలిత ప్రాంతాలలో దిగజారుతున్న పరిస్థితులు, కాంగ్రెస్ పాపాల ఫలితంగానే మనకీ కష్లాఉ, బీజేపీ పాలనలో మరింత దిగజారిన పరిస్థితి మనం చూస్తున్నాం అన్నారు. అందుకే మన సీఎం కేసీఆర్ ఇంత చేయాల్సి వస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబం, సమాజం గ్రామం, రాష్ట్రం, దేశం ప్రపంచమే భాగుపడుతుందన్నారు. తెలంగాణకు ముందు కేవలం 600కోట్ల మేర రుణాలు అందచేయగా, ఇవాల సీఎం కేసీఆర్ నేతృత్వంలో 20వేల కోట్ల రుణాలు అందచేస్తున్నామని తెలిపారు. మహిళలు కేంద్రంగా వారే లబ్ధిదారులుగా సీఎం కేసీఆర్ అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళలు తమ అభివృద్ధికోసం ఎవరు ఏమి చేస్తున్నారో పరిశీలించాలని వాటన్నింటిని విశ్లేషించుకొని రానున్న కాలంలో సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళా సంఘాలకు ఐదుకోట్ల రూపాయల విలువైన రుణాలను అందచేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాల పాలకవర్గ సభ్యులు వివిధ సంఘాల సభ్యులు ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతోనే శిశువు మృతి



**పాలకుర్తి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** పాలకుర్తిలోని ప్రభుత్వ ఉన్నతశ్రేణి ఆస్పత్రిలో శిశువు మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మండలంలోని దర్ధెపల్లి గ్రామానికిచెందిన జిట్టబోయిన రాంలీలా సోమల్లయ్యల కుమార్తె కన్నెబోయిన స్రవంతి, జఫర్‌గడ్ మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌తో వివాహం జరిపించారు. తొలికాన్పు కోసం తల్లిగారి గ్రామమైన దర్ధెపల్లిలోనే ఉంటుందని, స్రవంతికి బుధవారం ఉదయం నొప్పులు రావడంతో పాలకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకరాగా సాధారణ కాన్పు చేస్తామని వైద్యులు అడ్మిట్ చేశారని బాధితులు తెలిపారు. అదేరాత్రి 11గంటల సమయంలో స్రవంతికి నొప్పులు అధికం కావడంతోవైద్యాధికారి డాక్టర్ స్వప్న అందుబాటులో లేకపోవడంతో ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్‌నర్సు సరిత మైనర్ ఆపరేషన్ చేసి ఆడశిశువుకు కాన్పుచేసిందని, పుట్టిన శిశువుకు చలనం లేకపోవడంతో హుటాహుటిన జనగామ ఆస్పత్రికి తరలించారని బాధితులు ఆరోపించారు. అప్పటికే శిశువు మృతిచెందిందని వైద్యాధికారులు నిర్ధారించారని కుటుంబ సభ్యులు చెప్పారు. కాగా, గైనకాలజిస్ట్ డా.స్వప్న అందుబాటులో లేకపోవడంతో ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్‌నర్స్ సరిత నిర్లక్ష్యంగా కాన్పు చేయడం వల్లనే శిశువు మృతిచెందిందని చంద్రశేఖర్ ఆరోపించారు. ఆస్పత్రిలో కాన్పు చేయలేమని చెబితే ప్రైవేటు ఆస్పత్రికి తీసుకవెళ్లే వారమని ఆవేదనతో రోధిస్తూ చెప్పారు. స్టాఫ్‌నర్స్ కాకుండా డాక్టర్ చేస్తే శిశువు బతికేదని కన్నీటి పర్యంతమయ్యాడు. అప్పటికీ తన భార్య ఇబ్బంది పడుతుందని తన శిశువును అప్పగించాలని వైద్యసిబ్బందిని అడిగితే వారు మమ్ములను తిట్టి మా కుటుంబ సభ్యులను బయటకు వెళ్లగొట్టారని ఆరోపించారు. డాక్టర్, స్టాఫ్‌నర్సు వల్లనే శిశువు మృతిచెందిందని, దీనికి కారణమైన వారిని సస్పెండ్ చేయాలని ఆస్పత్రి ఎదుట రెండుగంటల పాటు కుటుంబ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. జిల్లా అధికారులు వచ్చేంత వరకు ఆందోళన విరమించమని బైఠాయించారు. దీంతో జనగామ డీసీహెచ్ఎస్ డాక్టర్ సుగుణాకర్‌రాజు ఆస్పత్రిని సందర్శించి జరిగిన ఘటనను బాధితులను అడిగి తెలుసుకున్నారు. అందుకు బాధ్యులైన డాక్టర్ స్వప్న, స్టాఫ్‌నర్సులను సస్పెండ్ చేయాలని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడంతో వారిని విధులనుంచి తొలగిస్తామని డాక్టర్ సుగుణాకర్‌రాజు హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన చేపట్టిన ప్రజాసంఘాల నాయకులు రమేష్ రాజా, చిట్యాల సోమన్న, సోమసత్యం, దొంగరి మహేందర్, కమ్మగాని శ్రీకాంత్, సంపత్, గుమ్మడిరాజుల సాంబయ్య రజిత మాట్లాడుతూ ఆస్పత్రిలో పనిచేసే వైద్యులు, సిబ్బంది స్థానికంగా ఉండకుండా అప్ అండ్ డౌన్ చేయడం వల్లనే శిశువు మృతిచెందిందని ఆరోపించారు. జిల్లా వైద్యధికారులు స్పందించి ఆస్పత్రిలో ప్రతీరోజు రాత్రి డ్యూటీ డాక్టర్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రిని వర్దన్నపేట ఏసీపీ సురేష్, సీఐ విశ్వేశ్వర్, ఎస్ఐ శ్రీకాంత్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## పీఆర్సీ కమీషన్‌ను వెంటనే నియమించాలి

**దుగ్గొండి, ఆగస్టు 24, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ దుగ్గొండి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని తొగర్రాయి, నాచినపల్లి, లక్ష్మిపురం, దేశాయిపల్లి, పోనకల్, గోపాలపురం,మల్లంపల్లి, కేజీబీవీ, మహ్మదాపురం తదితర పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశాలను నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాలలో పాల్గొన్న టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో బడ్జెట్‌కు 12 శాతం నిధులు కేటాయిస్తే, తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి కేవలం 6 శాతం నిధులు మాత్రమే కేటాయించి విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 22వేలకు పైగా ఖాలీలు ఉన్నాయని, గత ఎనిమిది సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, ఆరేండ్లుగా బదిలీలు నిర్వహించకపోవడం పర్యవేక్షణ అధికారుల పోస్టులు 90 శాతం ఖాలీలు ఉండడంతో పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందని పరిస్థితి నెలకొందన్నారు. సమస్యల పరిష్కారానికి టీచర్లు పోరాబాట పట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జీ.వెంకటేశ్వర్లు, పూజారి మనోజ్, యూ.అశోక్, బి.సురేష్, ఈదుల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకై పోరాడుదాం



నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త
కార్మిక హక్కుల పరిరక్షణకై పోరాడుదాం, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఏఐఎఫ్‌టియు (న్యూ) జాతీయ అధ్యక్షులు గుర్రం విజయ్ కుమార్ అన్నారు.ప్రజల సంపదైన ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్లకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ,44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చి,కార్మిక హక్కులను హరిస్తున్న మోడీ కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,గురువారం మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐఎఫ్‌టియు (న్యూ) వరంగల్ జిల్లా జనరల్ బాడీ కామ్రేడ్ శ్రీనివాస్ అధ్యక్షతన నర్సంపేటలోని గెస్ట్‌హౌస్‌లో నిర్వహించారు.ఈ జనరల్ బాడీకి ముఖ్య అతిథిగా ఏఐఎఫ్టియు న్యూ జాతీయ అధ్యక్షులు గుర్రం విజయ్ కుమార్ హాజరై ఈ క్రింది విధంగా ప్రసంగించారు.ప్రజల రక్తమాంసాల ద్వారా సృష్టించిన సర్వసంపదలను, కేవలం 5 సంవత్సరాలు అధికారంలో ఉండే ప్రభుత్వాలు,కార్పొరేట్‌లకు దారాదత్తం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను తీవ్రంగా ఖండించారు.కార్మికవర్గం తరతరాలుగా త్యాగాల ద్వారా సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి, కార్మిక హక్కులనుహరిస్తున్నారని విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికులు, జూట్, హమాలీ, మోటార్, భవన నిర్మాణ, ఔట్సోర్సింగ్, గ్రామ పంచాయతీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, బ్రిక్స్ తదితర కార్మికులకు ఎటువంటి హక్కులు లేకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు.ఈ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం హాజరై ప్రసంగించారు. అలాగే సంగం నాయకులు, రొట్టె శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, బాస రాజేందర్, మంద మల్లయ్య, బొల్లెన రమేష్, గాదం రవి, బద్రు, ఈర్ల రాజు, సాంబన్న, వెంకన్న, సురేందర్, పంబి సదానందం, వల్లపు వెంకన్న, సూరన్న, నరేందర్, సాంబయ్య, రాజు, భద్రయ్య, కిషన్, దయాకర్, రంగారావు, రమేష్, మల్లేష్, రంజిత్, రవి, రాజు, గణేష్, పరమేష్, సదానందం, యాకన్న, లింగయ్య, రమేష్, కుమార్, చంద్రయ్య, ఐలయ్య, చంద్రమౌళి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామైఖ్య సంఘాలు ఆదర్శవంతంగా నిలువాలి



చెన్నారావుపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త
రోజువారి పొదుపులు చేస్తూ ఆర్థికాభివృద్ధిలో గ్రామైఖ్య సంఘాలు ఆదర్శంగా నిలువాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దయాకర్ అన్నారు. స్థానిక ఆశా జ్యోతి మండల సమాఖ్య కద్దూరి హైమ అధ్యక్షతన గురువారం మ్యాక్స్ యాక్టు నిబంధనలపై గ్రామ సంఘ ప్రతినిధులకు వివోఏలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందుకు ప్రభుత్వ సహకారం ప్రోత్సాహం ఉన్నందున సమర్థవంతంగా ఎదగాలన్నారు. అలాగే వంద రోజుల ఉపాధిహామీ పనులు పూర్తి చేసిన కుటుంబాలకు ఉచిత శిక్షణ స్కాలర్‌షిప్‌తో పాటు ఉద్యోగ, ఉపాధి కల్పన కల్పిస్తాయన్నారు. ఏపిఎంలు ముక్కెర ఈశ్వర్, ఎర్రబెల్లి వేణుగోపాల్, సీసీలు కట్టయ్య, మంజుల, వెంకటేశ్వర్లు, సుజాత, ఉన్నారు.

## గద్దర్ యాది సభను విజయవంతంచేయాలి

కొత్తగూడ ఆగస్టు 24 ప్రభాతవార్త
ఈనెల 27న నర్సంపేట సిటిజన్స్‌క్లబ్ ఆవరణలో నిర్వహించతలపెట్టిన ప్రజాయుద్ధ నౌక గద్దర్, జహీర్ అలీ ఖాన్‌ల యాది సభను విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి, ఎటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిద్దబోయిన భిక్షం కోరారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలోని కొమురంభీం విగ్రహం వద్ద గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఏంపల్లి సమ్మయ్య, వాసం కొమ్మాలు, బిజ్జ సుదర్శన్, పెనుక రామచందర్, కుంజ నర్సింగరావు, అల్లెం జంపయ్య, రాంపూర్ సర్పంచ్ ఈసం స్వామి, ఈక విజయ్, వజ్జ రవి, పాల్గొన్నారు.

## అక్కల్‌చెడలో ఘనంగా తీజ్‌వేడుకలు



చెన్నారావుపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త
మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో గురువారం తీజ్‌వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తండాల్లో గిరిజనులు ఎంతో సాంప్రదాయ బద్దంగా వేడుకలు జరుపుకున్నారు. ఒక తొట్టిలో ఉంచినటువంటి నారుమళ్లతో యువతులు భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. అలాగే నృత్యాలు చేస్తూ వాటిని సమీపంలోని ఊరచెరువులో నిమజ్జనం చేశారు. కోరిన కోరికలు నెరవేర్చాలని పిల్లాపాపలంతా చల్లంగా ఉండాలని వేడుకున్నారు. కాగా మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. గిరిజనులను ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌రావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, బానోతు లక్ష్మణ్‌నాయక్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, నాయకులు వేముల సాంబయ్యగౌడ్, చింతల సాంబరెడ్డి, రమేష్‌యాదవ్, గ్రామసర్పంచ్ తూటి పావని రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుచేరు రాజేందర్, ఉపసర్పంచ్ వీరన్ననాయక్, బానోతు వీరునాయక్, భూక్య సురేష్,వెంకన్న, భూక్య రవి, పాల్గొన్నారు.

# అర్హులందరికీ అందని బీసీ బంధు



**బీఆర్ఎస్ కార్యకర్తలకేనా బీసీ బంధు?**
**అర్హులందరికీ అందని చెక్కులు**
**ఆందోళన వ్యక్తం చేస్తున్న బీసీ కులస్తులు**
**అధికారులు పూర్తి బాధ్యత వహించాలి**
**కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘు**

ఏటూరునాగారం ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం బీసీ బంధు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుండగా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు నాయకులు, కార్యకర్తలతో కలిసి చెక్కుల పంపిణీ పై అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రఘు మాట్లాడుతూ బీసీ బంధు ఎంపికలో అవకతవకలు జరిగాయని, బీఆర్ఎస్ కార్యకర్తలకు మరియు వారికి అనుకూలంగా ఉన్నవారికే ఎంపిక చేశారని, అర్హులైన నిరుపేద కుల వృత్తుల వారు అంగవైకల్యం కలిగిన వారి పేర్లు కూడా ఎంపిక చేసిన జాబితాలో ఉన్నప్పటికీ వారిని తొలగించేశారని అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకుల తీరు పై మండి పడ్డారు. స్థానిక బీఆర్ఎస్ నేతలు పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.లబ్ది దారుల ఎంపిక అవకతవకలపై అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో నూతనంగా లబ్దిదారులను ఎంపిక చేసి అర్హులైన వారిని ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

## ఎందుకు ఇంత వివక్ష..!



అధికారులను, ప్రజా ప్రతినిధులను నిలదీసిన స్థానికులు అర్హులమైన మాకు బీసీ బంధు అందించరా ఎందుకు మాపై ఇంత వివక్ష అంటూ ఏటూర్‌నాగారం మండల కేంద్రానికి చెందిన కొక్కండి శ్రీమతి మరియు చిన్నబోయినపల్లికి చెందిన నీలం శ్రీనివాస్‌లు గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన బీసీ బంధు చెక్కు ల పంపిణీ సందర్భంగా అధికారులను, ప్రజా ప్రతినిధులను నిలదీశారు. ఈ సందర్భంగా శ్రీమతి మాట్లాడుతూ తన భర్త ఒక్కొండ కోటేశ్వరరావు అంగవైకల్యంలో బాధ పడుతూ కుల వృత్తి అయిన కంశాలి పనిని చేస్తున్నారని, ఆర్థిక ఇబ్బందులతో జీవనం గడుపుతున్నామని, అర్హులమైనమాకు బీసీ బంధు జాబితాలో పేరు వచ్చినప్పటికీ తొలగించడంలో ఆంతర్యమేమిటని అధికారులు, ప్రజా ప్రతినిధుల తీరుపై మండి పడ్డారు. ఒకే ఇంట్లో ఇద్దరు లబ్ది దారులను ఎంపిక చేయడం అధికారులకు ఎంత వరకు సమంజసమని నిలదీశారు. అర్హులైన పేద కుల వృత్తుల వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నీలం శ్రీనివాస్ మాట్లాడుతూ తాను అంగవైకల్యంతో బాధ పడుతూ మేదర వృత్తి కొనసాగిస్తూ కుటుం బాన్ని పోషిస్తున్నానని, ఉద్దేశంతో సీఎం కేసీఆర్ బీసీ బంధు ప్రవేశ పెడితే బీఆర్ఎస్ నాయకులు మరియు అధికారులు పథకాన్ని పక్కదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన పేదవాడికి లబ్ది చేకూరే విధంగా ప్రభుత్వం ఇకనైనా అభ్యర్థులను గుర్తించి ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



ఖానాపురం, ఆగస్టు 24, ప్రభాతవార్త
రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతిచెందిన సంఘటన మండలంలోని మంగళవారం పేట గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారిపేట అశోక్‌నగర్ గ్రామమైన నాజితండాకు చెందిన అజ్మీర బుజ్యా(81) అదే తండాకు చెందిన భద్రు అనే వ్యక్తి బైక్ మీద మంగళవారిపేటకు వచ్చి పెన్షన్ తీసుకొని వెళుతున్న క్రమంలో గూడూరు నుండి నర్సంపేటకు వెళుతున్న కారు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో బుజ్యాకు తీవ్ర గాయాలు కాగా వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలోనే మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని భార్య వీరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాధవ్‌గౌడ్ తెలిపారు.

## టీచర్ల సమస్యలు ఎన్నికల ముందే పరిష్కరించాలి

ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్
ములుగు, ఆగస్టు 24, ప్రభాతవార్త : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నికల ముందే పరిష్కరించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్, ప్రధాన కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్ అన్నారు. ములుగు మండలంలోని జాకారం, అబ్బాపూర్, శ్రీరాములపల్లి, భూపాల్‌నగర్, కోయగూడెం పాఠశాలల్లో ఎస్టీయు మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, కొత్త పీఆర్సీ కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెజిబివి, మాడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అజ్మీర దశరథ్, ప్రధాన కార్యదర్శి దాసరి రామ్మూర్తి, నాయకులు ఆగయ్య, అనిత, రవీందర్, సురేష్, దాసరి రమేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టులో పొరపాట్లు లేకుండా చూడాలి

ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



వెంకటాపూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త : ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వెంకటాపూర్ మండలంలోని (ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా) పెద్దాపూర్, గుర్రంపేట గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను ఆమె గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఈ గ్రామాలలో ఓటింగ్ తక్కువ అయినందున, ఈ సారి ఎక్కువ శాతం ఓటింగ్ అయ్యేలా కృషి చేయాలని ఆమె బూత్ లెవల్ అధికారులకు తగిన సూచనలు చేశారు. ఆమె వెంట స్విప్ అధికారి ఇ. ప్రేమలత, వెంకటాపూర్ తహశీల్దార్ తాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కటై కదులుదాం-అక్రమాల బిఆర్ఎస్‌ను తరిమికొడదాం

-రేవూరి ప్రకాష్ రెడ్డి



నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త
ఈ నెల 27న ఖమ్మంలో జరిగే బిజెపి భారీ బహిరంగ సభకు కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ అమిత్ షా విచ్చేస్తున్న సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బిజెపి శ్రేణులు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలని బిజెపి రాష్ట్ర నాయకులు,నర్సంపేట మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల పక్షం వహించాలని విజ్ఞప్తి చేశారు.ఏ ఒక్క హామీ నెరవేర్చని కేసీఆర్ పాలన అవసరమా అంటూ ప్రశ్నించారు.నిజమైన ప్రజా సంక్షేమం బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమని,మాయల మరాఠీ కేసీఆర్‌ను ఇంటికి సాగనంపడమే ధ్యేయంగా పెట్టుకోవాలని సూచించారు.

# ఎస్సీ, ఎస్టీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించండి

-ఎస్సీ,ఎస్టీల నాయకుడు

బెల్లంకొండ పోచయ్య

మహాముత్తారం, ఆగస్టు 24, ప్రభాతవార్త

మండలంలోని యామన్‌పల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాముత్తారం మండలంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీలు అందరూ కలిసి గురువారం సమావేశంను ఏర్పాటు చేసుకున్నారు. సమావేశంలో ఎస్సీ,ఎస్టీల నాయకుడు బెల్లంకొండ పోచయ్య మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ సమస్యలు పరిష్కారం కావాలంటే అసెంబ్లీలో ఎస్సీ,ఎస్టీ వర్గాల నుండి ఎమ్మెల్యేను గెలిపించుకోవాలని అలాగే ఈప్రాంతంలో ఎస్సీ,ఎస్టీల అనేకమైన సమస్యలు భూపాలపల్లి జిల్లాలో ఎస్టీ ట్రైబల్ వేల్ఫేర్ కార్యాలయం లేకపోవడం అనేది ఉందన్నారు. ఈప్రాంతంలో ఉన్నటువంటి నాయకులు ఎస్టీల మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. ఈప్రాంతంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ బీడు భూములు అన్ని కూడా సాగులోకి రావాలంటే ఈప్రాంతం నుండి ఎస్సీ, ఎస్టీ అభ్యర్థిని



ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని బెల్లంకొండ పోచయ్య కోరారు. ఈకార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక నాయకులు గొరిగె కిరణ్, పీక కిరణ్, బొబ్బిలి రాజయ్య, దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## ఇస్రో ఆకారంలో ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు



కాటారం, ఆగస్టు 24, ప్రభాతవార్త

చంద్రయాన్-3 విజయవంతం అయినా సందర్భంగా కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో విద్యార్థులు గురువారం ఇస్రో ఆకారంలో ప్రదర్శన ఇచ్చారు. అనంతరం విద్యార్థులు సంబరాలు చేసుకుని, స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు జయహో భారత్..జయహో చంద్రయాన్...అంటూ ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆదర్శ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత అభినందించారు.

## పత్తి పంటలో వేరుకుళ్ళు తెగులును గమనించాలి

-మండల వ్యవసాయాధికారి కల్వల సతీష్



మహాముత్తారం, ఆగస్టు 24, ప్రభాతవార్త

పత్తి పంటలో వేరు కుళ్ళు తెగులును గమనించాలని మహాముత్తారం మండల వ్యవసాయాధికారి కల్వల సతీష్ తెలిపారు. దానియొక్క లక్షణాలు..తెగులు సోకిన మొక్కలలో ఆకుల పైనుండి కింది భాగం వరకు వడలిపోయి, వేలాడుతూ ఉంటాయన్నారు. ఒక్క రోజులోనే మొక్క అర్ధాంతరంగా చనిపోతుందని తెలిపారు. తెగులు సోకిన మొక్కలు చేనులో గుంపులు గుంపులుగా ఎండిపోతాయన్నారు. వేళ్లపై ఉండే బెరడు పగిలి ఊడిపోతుందని, పీచు వేర్లు కుళ్లిపోయి ఊడిపోతాయన్నారు. భూమిలో ఉండే శిలీంధ్రం ద్వారా ఈతెగులు సోకుతుందన్నారు. దీన్ని నివారించేందుకు గాను కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3(గ్రాములు/లీటరు నీటికి(లేదా) కార్బండజమ్ 1(గ్రా/లీటరు నీటికి కలిపిన ద్రావణంను మొక్క మొదళ్ల వద్ద నేల తడిచే విధంగా పోసినట్లయితే తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు.


## పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ

పర్వతగిరి, ఆగస్టు 24, ప్రభాతవార్త

పర్వతగిరి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 60 పాలనాలు ప్రజాభివృద్ధి చేస్తూ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటే బిజెపి,బిఆర్ఎస్ పార్టీల పాలనలో అటు దేశాన్ని ఇటు రాష్ట్రాన్ని సున్యనికి తీసుకోచ్చారని అన్నారు.రాష్ట్రంలో అధికార పార్టీ,వర్ధన్నపేటలో స్థానిక ఎమ్మెల్యే మీద ఉన్న ప్రజావ్యతిరేక విధానాలే వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయన్నారు.అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని,రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన జమాల్ పురం సర్పంచ్,గ్రామ పెద్దలు

పర్వతగిరి, ఆగస్టు 24, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం జమాల్‌పురం గ్రామం నుండి వడ్లకొండ వరకు 2 కోట్ల 40 లక్షల రూపాయలతో రోడ్డు మంజూరు చేయడం జరిగింది.మరియు 3వ సారి ఎమ్మెల్యే టికెట్ కన్ఫార్మ్ అయిన సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిడుగు రేణుక సాయిలు, బల్లే మల్లేశం, కారింగుల అరవింద్, బండి దేవేందర్, జిల్లా వెంకన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## క్రియాశీల పోరాటాలకు సిద్ధం కావాలి

గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు తమ డిమాండ్ల సాధన కొరకు మౌనం వీడి క్రియాశీల పోరాటాలకు సిద్ధం కావాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. టిపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పలు పాఠశాలల్లో ఆ సంఘ నాయకులు పర్యటించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంల్లో ఆయన మాట్లాడారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని, ఇందుకు టిపిటిఎఫ్ సిద్ధంగా ఉందని అన్నారు. విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వ సాచివేత ధోరణి అవలంబిస్తున్నదని ఆరోపించారు. మనఊరు-మనబడి కార్యక్రమం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో నిధులు విడుదల కాక పనులు నత్తనడక నడుస్తున్నాయన్నారు. కొత్తగా నియామకాలు లేక విషయ నిపుణుల కొరత ఏర్పడుతున్నదన్నారు. ఎమ్మీఓల వ్యవస్థ ఇంచార్జిలకే పరిమితం చేయడంతో పాఠశాలల పర్యవేక్షణ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘ నాయకులు సోమ రవి, మహబూబలీ, ఆదినారాయణ పాల్గొన్నారు.

## బివల్వోలను తొలగించడం సరికాదు

కొత్తగూడ ఆగస్టు 24 ప్రభాతవార్త

రెవెన్యూ డిపార్ట్ మెంటుకు అనుసందానంగా 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న బివల్వోలను తొలగించడం సరికాదని బివల్ఓ కొత్తగూడ మండల అధ్యక్షులు చుంచ.లక్ష్మయ్య అద్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 38 పిఎస్ లలో బివల్ఓ లను తీసివేసి పంచాయితీ కార్యదర్శులను పెట్టడంజరిగిందని అన్నారు. 20 సంవత్సరాలు వెట్టిచాకిరి చేయించుకొని మమ్ములను తీసివేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్సం.సుధాకర్, ఈసం.మహేందర్, బగాసి.క్రాంతి, పుల్సం.అశోక్ లు ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

-ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పెండెం మధుసూదన్



మల్హర్‌రావు, ఆగస్టు 24, ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యలన్నిటిని ఎన్నికల ముందే పరిష్కరించాలని ఎస్టీయూ సంఘం జిల్లా అధ్యక్షులు పెండెం మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలో అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ..317జిఓ బాధితులకు న్యాయం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, ఐఆర్ ప్రకటించి పిఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని, పదోన్నతులు బదిలీలను వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు లేకుండా ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ విద్య కుంటుపడుతుందని ఈసందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్టీయు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.రమేష్ నాయక్, ఎం.అశోక్, జిల్లా బాధ్యులు శనిగరం సదయ్య, జెజుగం సతీష్ కుమార్, నామని శంకర్, మండల బాధ్యులు టి.శ్రీనివాస్, జి.రాకేష్, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



మల్హర్‌రావు, ఆగస్టు 24, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాల వరదల్లో చిక్కుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్న కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పీవీనగర్‌కు చెందిన ఇద్దరిని విధి నిర్వాహణలో భాగంగా అత్యంత ధైర్య సాహసాలతో కాపాడి ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా స్పెషల్ అవార్డును పొందిన కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్‌ను గురువారం మండల అధికార ప్రతినిధి, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈఅవార్డును పొంది మండలానికి ఎంతో కీర్తి ప్రతిష్టలు తెచ్చారని, ఇలాంటి ఉన్నత పథకాలు మరిన్ని సాధించాలని ఆకాంక్షించారు. వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వారివెంట పెద్దతూండ్ల, కొయ్యూరు గ్రామశాఖ అధ్యక్షులు నారా రమేష్, శేఖర్, ఆదివాసీ తుడుందెబ్బ నాయకులు గుంటి బాపు తదితరులు పాల్గొన్నారు.

## ధరణీ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలి

కాటారం, ఆగస్టు 24, ప్రభాతవార్త



ధరణి(ఎఫ్‌టిఎస్) ఆపరేటర్లకు సంబంధించిన పలు అంశాలపై ట్రెస్సా నాయకులు మార్క రామ్మోహన్, ఎ.నాగరాజు, ఎండి అబ్దుల్ రజాక్‌లను గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకొని చర్చించారు. ఈవిషయమై వారు సానుకూలంగా స్పందించి ధరణీ ఆపరేటర్‌ల సమస్యలను ట్రెస్సా తరపున ప్రభుత్వం దృష్టికి న్యాయం జరిగేలా ప్రయత్నాస్తామని తెలిపారు.

# స్మార్ట్ సిటీ పనులు వేగంగా పూర్తి చేయాలి

- కాళోజి కళాక్షేత్రం పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- వరదతో దెబ్బతిన్న ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, నిర్మాణం చేపట్టాలి
- పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు



ప్రభాతవార్త- హన్మకొండ:

స్మార్ట్‌సిటీ పనులు వేగవంతం చేయడంతో పాటు కాళోజి కళాక్షేత్రం పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం కూడా, జీడబ్ల్యూఎంసీ పనులపై కూడా కార్యాలయంలో చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజుయాదవ్, మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్‌బాషలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అభివృద్ధి పనులు ఆగోద్దని, స్మార్ట్ సిటీ పనుల్లో వేగంగా పూర్తి చేయాలన్నారు. సీసీ రోడ్లు, డ్రైన్లు పనులను సకాలంలో పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. వారం రోజుల క్రితం కలెక్టర్ కార్యాలయంలో సమీక్షపై జరుగగా వారంలో జరిగిన పురుగతిని అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఆయా శాఖల సమన్వయంతో పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. వరదతో దెబ్బతిన్న ప్రాంతాల్లో త్వరగా సీసీ రోడ్డు, డ్రైన్లు నిర్మించాలని, నగరం ముపు భారిన పడకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంకా అవసరమైన చోట్ల అభివృద్ధి, పనుల ప్రారంభలకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నిర్మాణం చివరి దశలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్దం చేయాలని అన్నారు. జీడబ్ల్యూంఎసీ కూడా పరిధిలో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ, కూడా అధికారులు, ఆర్‌అండ్‌బి అధికారులు, ఇరిగేషన్ ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.




## పరకాల కాంగ్రెస్‌పార్టీ టికెట్‌కోసం కేయూ పార్ట్‌టైం అధ్యాపకులు సోల్తికిరణ్ దరఖాస్తు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24 ప్రభాతవార్త :

రానున్న శాసనసభ ఎన్నికలలో పరకాల నియోజకవర్గ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా బరిలోకి కేయూ పార్ట్‌టైం అధ్యాపకులు సోల్తి కిరన్‌కుమార్ గౌడ్ దరఖాస్తు చేశారు. ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా ల్యాండ్ పులింగ్, రైతు జేఏసీ కన్వీనర్‌గా పనిచేస్తున్నటువంటి కిరణ్‌గౌడ్ హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికారులకు తన పరకాల శాసనసభ అభ్యర్థి దరఖాస్తు పత్రాలను అందచేశారు. తన అభ్యర్థిత్వం కోసం రాష్ట్ర పార్టీ పెద్దలు, పరకాల నియోజకవర్గ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు వివిధ విద్యార్థిసంఘాల నాయకులు, ప్రజాసంఘాలు, కులసంఘాలు, ఉద్యోగ సంఘాలు, మహిళా సంఘాల నాయకులు అందరు సహకరించాలని కోరారు.

# ప్రపంచ జానపదా దినోత్సవ సంబరాలు



ప్రభాతవార్త- హన్మకొండ:

ప్రపంచ జానపద దినోత్సవ సంబరాల సందర్భంగా గురువారం పబ్లిక్ గార్డెన్స్ ఎదురుగా టిడిపి కళ్యాణ మండపంలో జరుగు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సుంచు లింగన్న, కోశాధికారి మేకల నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్కుమార్ కళాకారుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. చిందు యక్షగానం కోలాటం, చిరుతల భవజన లంబాడి డప్పులు జడ కొప్పు కోలాటం ఒగుగ్గడోలు, చిరుతల భజన బోనాల కోలాటం ఇలాంటి కళాకారులు దాదాపు 200 మంది కళాకారులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాళ్ల రమేష్, అనుమకొండ జిల్లా అధ్యక్షులు డప్పు శ్రీను, వరంగల్ జిల్లా అధ్యక్షులు పోలెపాక రమేష్, జనగం జిల్లా అధ్యక్షులు ఊర సంపత్, జయశంకర్ భూపాల్‌జిల్లా అధ్యక్షులు నిమ్మ రాజు, మహిళా అధ్యక్షులు జన్ను రజిత, మాటేటి రజిత, పాల్గొన్నారు.

## బోటనీ బీఓఎస్‌గా ఆచార్య మహమ్మద్ ముస్తఫా బాధ్యతల స్వీకరణ

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24 ప్రభాతవార్త :



కేయూ బోటనీ విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా ఆచార్య మహమ్మద్ ముస్తఫా గురు వారం ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు డాక్టర్ బి.లలితకుమారి నుంచి బాధ్యతలు స్వీకరించారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య మహమ్మద్ ముస్తఫాను అభినందించారు.

## ఆశాలకు ఫిక్స్‌డు వేతనం 18వేలు ఇవ్వాలి

- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా



ప్రభాతవార్త- హన్మకొండ:

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం రోజున ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య మాట్లాడుతూ ఆశల సమస్యల పరిష్కారించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పారితోషకం పేరుతో ఆశాలను శ్రమదోపిడికి గురిచేస్తూ కనీస వేతనం ఇవ్వడం లేదని అన్నారు. ఆశాలకు ఉద్యోగ భద్రత లేదని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి 18వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాణి, రమ, ఏలీషా, డి.సుమలత, లీల, ఈశోభ, సంధ్య, సునంద, కే.పద్మ, సుకన్య, యాకుబీ, నవమణి తదితరులు పాల్గొన్నారు.

## సీతారామస్వామి ప్రచార రథాన్ని ప్రారంభించిన బీఆర్‌ఎస్ నాయకులు

రాయపర్తి, ఆగస్టు 24, ప్రభాతవార్త



పాలకుర్తి మండలంలోని వల్మీడీ గ్రామంలో సుమారు 100 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన వల్మిడి శ్రీ సీతారామస్వామి వారి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శ్రీసీతారామచంద్రస్వామి ప్రచారరథాన్ని గురువారం మండలంలోని మైలారం గ్రామంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్ ప్రారంభించారు. ప్రచార రథంతో గ్రామములో ఇంటి ఇంటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి ప్రచారం నిర్వహించి, ఆలయ ప్రారంభానికి భారీ ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్‌రెడ్డి, మార్గం సారంగం, ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న, పిఏసిఎస్ డైరెక్టర్ గబ్బెట లక్ష్మియాకయ్య, గ్రామ ఇంచార్జి కుందూరు యాదగిరిరెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు గుడెల్లి వెంకన్న, పరుపాటి రవీందర్‌రెడ్డి, బీమ్‌రెడ్డి, బొమ్మినేని బుచ్చిరెడ్డి, గూడెల్లి వెంకటయ్య, గబ్బెట కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, కోలారాజ్, బాద సుధాకర్, పార్టీ ఇంచార్జిలు, ముఖ్య నాయకులు, సీఏలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 13మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య పరీక్షలలో గురువారం 13మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో ఎల్బీ కాలేజీ పరీక్షా కేంద్రంలో ఆరుగురు, సీకెఎం కాలేజీ పరీక్షాకేంద్రంలో ఇద్దరు, ఏఎస్ఎం కాలేజీలో ఐదుగురు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు. వీరిపై నిబంధనల ప్రకారం చరనయలు ఉంటాని వారు తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థిగా ఆశావహుడు దేవేందర్ రెడ్డి



పరకాల,ఆగస్టు 24, ప్రభాతవార్త

పరకాల సెగ్మెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా తనను ఖరారు చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులతో కలిసి ఆయన హైదరాబాద్ తరలి వెళ్లారు. గాంధీభవన్‌లో ఇన్చార్జికి తన దరఖాస్తును అందజేశారు. అనంతరం టిపిసిసి అధ్యక్షుడు దేవంత్ రెడ్డిని కలిసి తన వినతిని వివరించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి, పత్తి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

రాయపర్తి, ఆగస్టు 24, ప్రభాతవార్త



మండలంలోని కేశవపురం గ్రామంలో వరి, పత్తి పంటలకు గురువారం జిల్లా వ్యవసాయ అధికారి ఉషదయాల్ పరిశీలించారు. ఎన్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ పి.సారంగం, వ్యవసాయ విస్తరణ అధికారి వీ.హిమబిందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. వారిలో పంటలో జింకులోప నివారణకు లీటరు నీటికి రెండు గ్రాముల చొప్పున జింకు సల్ఫేట్ కలిపి 5 రోజుల తేడాతో రెండు సార్తు పిచికారి చేయాలని అన్నారు. లింగాకర్షక బుట్టలను ఎకరాకు నాలుగు నుండి 8 శాతం చొప్పున సామూహికంగా పెట్టుకొని గులాబి రంగు పురుగు ఉధృతిని తెలుసుకొని అరికట్టాలనీ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ పి.సారంగం, వ్యవసాయ విస్తరణ అధికారి వి.హిమబందు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్ట్స్ కళాశాలలో ఎన్‌సీసీ ఆర్మీ అడ్మిషన్స్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరిన బీఏ బీకాం, బీఎస్సీ విద్యార్థులు ఎన్‌సీసీ, ఆర్మీ విభాగంలో చేరుటకు ఈనెల 25న శుక్రవారం కళాశాలలో 9గంటలకు అడ్మిషన్లు ప్రారంభమవుతుందని, విద్యార్థులు తమ అడ్మిషన్, సర్టిఫికెట్ , ఆధార్‌కార్డు వెంట తీసుకుని రావాలని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, ఎన్‌సీసీ ఆర్మీ వింగ్ లెఫ్ట్‌నెంట్ డాక్టర్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ బహిరంగ సభపై సమీక్ష

ప్రభాతవార్త- హన్మకొండ:

ఈ నెల 26న చేవెళ్లలో నిర్వహించే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ బహిరంగ సభపై శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులతో హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 26వ తేదిన తెలంగాణ ప్రదేష్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ బహిరంగ సభ నిర్వహించనున్నారు. క్లరేషన్ బహిరంగ సభ విజయవంతంపై సమీక్ష కార్యక్రమాన్ని ముఖ్య నాయకులతో నిర్వహించారు.

## జాతీయ మానవ హక్కు కమిటీ మండల కమటీ ఎన్నిక

దుగ్గొండి, ఆగస్టు 24, ప్రభతవార్త

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) రాష్ట్ర అధ్యక్షులు డా.మొగుళ్ల భద్రయ్య ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు సౌరవ్ జితేందర్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు నెహ్రూనాయక్ అధ్యఓతన దుగ్గొండి మండల కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ మానవ హక్కు కమిటీ రాష్ట్ర ఈసీ మెంబర్ గోరపూడి భాస్కర్, గౌరవ అతిథులుగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బాలినె లక్ష్మి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, ప్రధాన కార్యర్శి గుణదల మురళీమోహన్ మాజరై నూతన దుగ్గొండి మండల కమిటిని ప్రకటించారు.

# నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త**

నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ఎంతోమంది నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారింది.ఆరోగ్య శ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ్ ఎల్ఓసీ ద్వారా వైద్యం చేయించుకోవచ్చు.తెల్ల రేషన్ లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్ ఫండ్కి దరశాస్తు చేసుకోవడానికి అర్హులు.గురువారం నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు రూ.23 లక్షల 50 వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద వర్గాల ప్రజలు అనారోగ్య కారణాల వల్ల వివిధ ప్రైవేట్ ఆస్పత్రిల్లో చికిత్స చేసుకుని అప్పుల పాలైన వారికి ముఖమంత్రి సహాయనిధి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు.నర్సంపేట,వరంగల్ లేదా హైదరాబాద్లో ఎక్కడైనా ప్రైవేట్ ఆస్పత్రిల్లో చికిత్స తీసుకుని వాటికి సంబంధించిన బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మన తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ దేశంలోనే సీఎం రిలీఫ్ ఫండ్ డబ్బుల విషయంలో గానీ సంఖ్య పరంగా గానీ ఎక్కువ మొత్తంలో ఇచ్చిన ఘనత ఒక్క తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుంది.రాష్ట్ర వ్యాప్తంగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు విషయంలో మన నర్సంపేట నియోజక వర్గం 3వ స్థానంలో ఉందన్నారు.



తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తర్వాత నర్సంపేట నియోజకవర్గంలో ఇప్పటివరకూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కింద 60 కోట్ల రూపాయల పై చిలుకు చెక్కలను అందజేయడం జరిగిందన్నారు. గురువారం చెక్కులను అందుకున్న లబ్ధిదారులు గౌరవ సీఎంకి, స్థానిక ఎమ్మెల్యే పెద్దికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్, జెడ్పి కో ఆప్షన్, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచులు, కౌన్సిలర్లు, ఆర్ఎస ఎస్ కన్వీనర్లు, మాజీ ఎంపిపి, జెడ్పిటిసి, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ విధులు మరిచి పక్క శాఖలో తల దూర్చడమేంటి

**నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త**

నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్గా ఉన్న కమిషనర్ మున్సిపాలిటీకా,మెప్మా శాఖకి కమిషనరా సమాధానం చెప్పాలని సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధికారులను డిమాండ్ చేశారు.నర్సంపేట మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మర్చిపోయి మెప్మా పై అజమాష్ చేస్తూ ఆర్పిలను ఓటిపిల పేరుతో మున్సిపాలిటీకి సంబంధంలేని ప్రజల దగ్గరకు(అనగా బస్టాండ్లు, ఆటో అడ్డాలు) చదువుకునే విద్యార్థుల దగ్గరకు వెళ్లి ఓటిపిలు తేవాలని ఆదేశాలు జారీ చేయడం ఏమిటని అన్నారు.మున్సిపల్ పట్టణంలో అనేక వార్డులలో చెత్తాచెదారం పేరకపోయి రోడ్ల ధ్వంసమై ప్రజలు



తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వాటి మీద దృష్టి పెట్టకుండా వీరిపై పెత్తనం చెలాయించడం ఏమిటని ప్రశ్నించారు.ఒకవైపు నర్సంపేట ఎమ్మెల్యే నర్సంపేట మున్సిపాలిటీకి కోట్ల రూపాయల విధులు తెస్తుంన్నమని చెప్తుంటే ఆ నిధులతో అభివృద్ధి పనులు చేయకుండా జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షణ చేయకుండా నర్సంపేట మున్సిపాలిటీని అభివృద్ధి వైపు తీసుకపోకుండా మున్సిపల్ కమిషనర్ చేస్తున్న పని ఏమిటని అన్నారు.పట్టణంలోని పరిశుభ్రతపై వార్డుల వారిగా మున్సిపాలిటీ సిబ్బందితో తీసుకోవాల్సిన ప్రజాభిప్రాయ సేకరణను మెప్మాకు శాఖకు అప్పజెప్పి వారి పట్ల ఆజామాషీ చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. కమిషనర్ తన వైఖరి మార్చుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అనంతగిరి రవి, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కలకోట అనిల్, కొండి మల్లయ్య, నాగరాజు, ఐటీపాముల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తీజ్ఉత్సవాల్లు

## ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దొంతి



**నల్లబెల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త**

మండలంలోని మేడపల్లి, పరిసర గ్రామాల్లో గిరిజనుల సాంప్రదాయ పండుగ తీజ్ ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో ఏఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని గిరిజనుల నృత్యాలతో ఆయన సైతం నృత్యాలు చేశారు. అనంతరం చిన్నారులతో ఆటపాటల్లో పాల్గొన్నారు. వీరి వెంట స్థానిక ఎంపిటిసి అంజలి మోహన్, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, గిరిజన కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలాలను చూసే పార్టీలోకి చేరికలు: ఎమ్మెల్యే పెద్ది



**నెక్కొండ, ఆగస్టు 24, ప్రభాతవార్త**

రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను చూసే పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన రెడ్డి అన్నారు. మండలంలోని అమీన్పేట గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలోకి 40 కుటుంబాలు చేరారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మంద సోమయ్య, డెక్క కుమారస్వామి, డెక్క రమేష్, పసులాది ప్రభాకర్, పసులాది రాజేందర్, పసులాది అశోక్లతో పాటు 40 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, జడ్పిటిసి సరోజ హరికిషన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్యాదవ్, చెన్నారావుపేట మాజీ ఎంపిపి జక్క అశోక్, సంగాని సూరయ్య, సర్పంచ్ గిరికపాటి హనుమంతరావు, ఎంపిటి దశ్రు, తాటిపల్లి శివకుమార్, మంద యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జీవన సాఫల్య పురస్కారానికి బట్టు సాంబయ్య ఎంపిక

**నల్లబెల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త**



జీవన పురస్కారానికి మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టుసాంబయ్యను ఎంపిక చేసినట్లు మానస సాహిత్య సాంస్కృతిక అకాడమి విజయవాడ బాధ్యులు సీహెచ్ వీఎస్ బ్రహ్మానందరావు ఒక ప్రకటణలో పేర్కొన్నారు. ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ రచయితగా, గాయకునిగా ఎన్నో పురస్కారాలు అందుకోవడంతో పాటు తనవంతు సహాయంగా ప్రజలకు సేవలందిస్తున్న బట్టు సాంబయ్యను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేయడం జరుగిందని ఆయన తెలిపారు. సామాజిక సేవా రంగంలో ముందున్న వ్యక్తులను ఎంపిక చేసి గత 23 సంవత్సరాలుగా ఈ పురస్కారాలు అందజేస్తున్నామని దీంతో పాటు ఎంపికైన వ్యక్తులకు 10116 రూపాయల నగదు సహాయాన్ని అందజేస్తామన్నారు. ఈ నెల 26 శుక్రవారం ఆంధ్రప్రదేష్ రాష్ట్రంలోని విజయవాడ మహానగరంలో పురస్కారాం అందజేసే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ముగ్గురిని ఎంపిక చేయగా అందులో బట్టు సాంబయ్య ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు మేధావులు, విద్యావంతులు, ఆయనను అభినందించారు. రాభోయే రోజుల్లో మరిన్ని పురస్కారాలు అందుకోవడంతో పాటు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వివిధ సంఘాల నాయకులు మండల ప్రజలు పేర్కొన్నారు.

# మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త**



ఇప్పలతండా గ్రామానికి చెందిన కీ.శే.ధరావత్ అంకీభాయ్ మరణించగా వారి మృత దేహం పై పూలమాలవేసి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మన్ నాయక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, మైబు, అశోక్, కమల్, వీరు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# రెండో రోజు కొనసాగిన దీక్షలు

**చెన్నారావుపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త**



లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై మండలంలోని జల్లి గ్రామానికి చెందిన తొగరు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆందోళన రెండో రోజు కొనసాగింది. ప్రభుత్వ విధానాలు ఎమ్మెల్యే వైఖరిని నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు ప్రభుత్వ యంత్రాంగం దిగివచ్చేంత వరకు సమ్మె కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఎన్ని ఆటంకాలు ఇబ్బందులు పెట్టిన వెనుకడుగు వేయమని వారు పేర్కొన్నారు.

**అవినీతి ప్రభుత్వానికి చరమగీతం పాడాలి..**

అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి అన్నారు. చెన్నారెడ్డి చేపట్టిన దీక్ష వద్దకు చేరుకున్న బిజెపి రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే రేవూరి వారికి సంపూర్ణ మద్దతు తెలిపిన సందర్భంగా రేవూరి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళా ప్రభుత్వం హడావుడిగా జీవోలు ప్రకటిస్తుందన్నారు. కేవలం ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు జీవోలు తెచ్చారన్నారు. ప్రస్తుతం దళితబంధు, బీసీబంధు మైనార్టీ బంధు పథకాల్లో అవినీతి అక్రమాలు నెలకొన్నాయన్నారు. ప్రభుత్వం చెప్పేవాటికి చేసేవాటికి పొంతన లేదన్నారు. ఉచిత పథకాలు, బందుల పేరుతో ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేస్తుందన్నారు. దీనిపై ప్రజలు తిరగబడాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇలాంటి మోసపూరిత ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మంద శంకర్, సముద్రాల బిక్షపతి, వంగపండ్ల రాజు, స్వామి, చింతకింది శివకృష్ణ, రాదారపు వీరస్వామి, ఇండ్ల సునిల్, ఎండి. అసీఫ్, సుభాన్, ఆకులపల్లి అజయ్, వీరన్న, యాట చరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బిజెపి నాయకులు వడ్డెపెల్లి నర్సింహరాములు, రజినిభారతి, దామెరుప్పుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే పెద్ది



**నల్లబెల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం, నందిగామ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు గురువారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ ఇప్పటి వరకు నర్సంపేట నియోజకవర్గంలో 80 శాతం అభివృద్ధి పనులను పూర్తి చేయడంతో పాటు సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందించామని ఆయన పేర్కొన్నారు. ఇదిగమణించిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభివృద్ధే ధ్యేంగా బిఆర్ఎస్ పార్టీని బలపరుస్తూ పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యతన్నారు. నందిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొమ్ము బాలరాజు, 3వ వార్డు సభ్యుడు రాజేశ్వరి సురేష్లతో పాటు రుద్రగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి కార్యకర్తల 40 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి పెద్ది ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్గుప్తా, పార్టీ సీనియర్ నాయకుడు తేజావత్ సమ్మయ్య నాయక్, క్లస్టర్ ఇంచార్జిలు హింగ్లె శివాజీ, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్గౌడ్, నూటెంకి సూరయ్య, మల్లాడి జైపాల్రెడ్డి, పైడి, కిష్టోజు బ్రహ్మాచారి, దూడెల సుమన్, రాజేశ్వర్రావు, పార్టీ, మండల గ్రామస్థాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకే ఉద్యోగం సైతం త్యాగం చేసిన పొదెం

**ములుగు, ఆగస్టు 24, ప్రభాతవార్త :**
37 ఏళ్ల సుధీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు, ఆదివాసీ ప్రజా సంఘాల ఉద్యోగ సంఘాలలో ఉండి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేసిన ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉపాధ్యాయులకు సమస్యలు పరిష్కరించిన పొదెం క్రిష్ణ ప్రసాద్ తన ఉద్యోగం నుండి విఆర్ఎస్ తీసుకుంటున్నారు. మంగపేట మండలం తొండ్యాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన కృష్ణ ప్రసాద్ కన్నాయిగూడెం ఆశ్రమ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ములుగు ఎజెన్సీతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆవివాసీ సమస్యలపై పోరాటం చేయడం, గిరిజన ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి పలువురి మనస్సులో ఒక నిబద్ధత కలిగిన వ్యక్తిగా నిలిచాడు. 1986 లో ఐటిడిఏలో ఉద్యోగం పొందిన నాటి నుండి నేటి వరకు ఓ ప్రక్క ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తూనే ప్రజల పక్షాన నిలబడి పోరాడాడు.



తుడుందెబ్బ సంఘం వ్యవస్థానలో దబ్బకట్ల నర్సింగరావుతో కలిసి ఆయన క్రియాశీలక పాత్ర పోషించారు. ఎస్టీలలో ఏబిసిడీ వర్గీకరణ ఉద్యమం మొదలైనప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టి, ఐటిడిఏ ఉద్యోగుల సంఘం టిడబ్ల్యూటియు లో రా ష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకొని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐటిడిఏలలో ఉన్న జీవోలు, ఉద్యోగుల భద్రతల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పోరాటం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన రాష్ట్ర జెఏసీ లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు వైస్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకుని రాష్ట్ర ఆవిర్భావంలో ఆదివాసీల పక్షాన తన మార్క్ చూపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్మాణం చేపట్టే పోలవరం ప్రాజెక్టు వల్ల దాదాపు 2 లక్షల మంది ఆదివాసీల అస్తిత్వానికి ప్రమాదం ఏర్పడుతుందని, రాష్ట్ర జాక్ నాయకునిగా ఉద్యోగిగా, ప్రజా ఉద్యమకారుడిగా నిరసనలు, జలదీక్ష కార్యక్రమాలు చేపట్టారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగాక ఏటూరునాగారం మండలంలోని కంతనపల్లి వద్ద గోదావరి నదిపై నిరి మ్ంచే బహుళార్థక ప్రాజెక్టు వల్ల ఆదివాసీ బహుజనులు నిర్వాసితులయ్యే ప్రమాదం ఉందని గ్రహించి కంతెనపల్లి ప్రాజెక్టు రద్దు కోసం ఆదివాసీ, ప్రజా సంఘాలు, ఉద్యోగ కారి ్మక కర్షక సంఘాలను ఏకంచేసి, మేడారం నుండి కంతనపల్లి వరకు పాదయాత్ర చేసి, ప్రభుత్వంపై శాంతియుతంగా నిరసన తెలిపారు. ములుగు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు స్వయాన అన్న కుమారుడిగా నియోజకవర్గ ప్రజలకు తెలిసిన కృష్ణ ప్రసాద్ స్వచ్ఛందంగా (విఆర్ఎస్) పదవి విరమణ చేస్తున్నారు. సుమారు ఇంకా రెండు సంవత్సరాల సర్వీసు ఉన్న కృష్ణ ప్రసాద్ విఆర్ఎస్ తీసుకొని ప్రజాసేవకే అంకితం కానున్నారు.

# ములుగు జిల్లాలో అయోమయంలో వైఎస్సార్ టిపీ

**ములుగు, ఆగస్టు 24, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలో వైఎస్సార్‌టిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. పార్టీ అధిష్టానం వ్యవహరిస్తున్న తీరుతో కార్యకర్తల్లో స _బ్దత ఏర్పడింది గత 6 నెలలుగా ములుగు జిల్లాలో వైఎస్సార్‌టిపి కార్యక్రమాలు చేపట్టకపోవడమే ఇందుకు నిదర్శనం. వైఎస్సార్‌టిపి పార్టీ కాంగ్రేస్ పార్టీలో విలీనమవుతుందనే ప్రచారంతో కార్యక్రమాలు నిర్వహించడం లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వాతావరణం వేడెక్కుతుండగా వైఎస్సార్‌టిపి ఊసే లేకపోవడంతో ములుగు జిల్లాలో నాయకులు, కార్యకర్తల్లో నిర్లిప్తత ఏర్పడింది. వైఎస్సార్‌టిపి ఏర్పాటు జరిగినప్పుడు ములుగు జిల్లా నుండి మాజీ జడ్పీటీసీ రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో షర్మిల వెంట తిరుగుతూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ తరువాత ములుగు జిల్లా అధ్యక్షుడిగా



నియామకమైన తరువాత జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున పార్టీ కారా ్యలయం ఏర్పాటు చేసుకొని జిల్లా కమిటీ, మండల కమిటీలు ఏర్పాటు చేసి జిల్లాలో పార్టీకి తగిన గుర్తింపు తీసుకువచ్చారు. రాష్ట్ర పార్టీ అధిష్టానం చేపట్టే కార్యక్రమాలకు ఇచ్చిన పిలుపునందుకొని ఎంతో శ్రమకోర్చి పార్టీ కార్యక్రమాలు చేపట్టి ములుగులో పార్టీకి ఎంతో గుర్తింపు తీసుకువచ్చారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డికి ఉన్న 25 సంవత్సరాల రాజకీయ అనుభవాన్ని క్రోడీకరించి ములుగు జిల్లాలోని 9 మండలాల్లో మండల కమిటీలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలను నిరసిస్తూ ప్రధాన ప్రతిపక్షాలకు ధీటుగా కార్యక్రమాలు చేపట్టారు. దీనితో జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్‌టిపి తనకంటూ కొంతమంది నాయకులు, పార్టీ క్యాడర్‌ను తయారు చేసుకుంది. ఈ నేనథ్యలో ములుగు జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఈ నెల 30 న ములుగులో జిల్లా కమిటీతో పాటు ఆ పార్టీ నాయకులు, కార ్యకర్తలు, అనుబంధ సంఘాలతో సమావేశం నిర్వహించి పార్టీ భవితవ ్యంపై చరి ్చంచి ఓ నిర ్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి

**ములుగు డీఈఓ జి. పాణిని**

**ములుగు, ఆగస్టు 24, ప్రభాతవార్త :**
విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడల సన్నాహక సమావేశంలో భాగంగా జిల్లా కేంద్రంలో వ్యాయామ ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల జీవితంలో క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు ప్రముఖ పాత్ర వహిస్తాయని తెలిపారు. కరోనా సమయంలో రెండు సంవత్సరాలు విద్యార్థులు క్రీడలకు దూరమయ్యారని, ఈ నిర్వహించబోయే క్రీడల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్ర స్థాయికి, జాతీయ స్థాయికి పంపించేలా సన్నద్ధం చేయాలని డీఈఓ తెలిపారు. ఈ క్రీడలను వ్యాయామ ఉపాధ్యాయులంతా సమన్వయంతో నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్‌లు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్శం రాజు, ఎస్‌జిఎఫ్ఐ సెక్రటరీ మదన్‌మోమన్, పీడీలు సంగ చేరాలు, సుధాకర్, ఆదినారాయణ, పీఈటీలు మల్లయ్య, వేణు మరియు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తవిద్యార్థుల నమోదులో బాలరక్ష భారత్

**స్వచ్ఛంద సంస్థ కృషి అభినందనీయం**

**ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు**

**వెంకటాపూర్ సర్పంచ్ మేడబోయిన అశోక్**




**వెంకటాపూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త :**
విద్యార్థుల నమోదులో స్వచ్ఛంద సంస ్థ బాలరక్ష భారత్ కృషి అభినందనీయమని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్, వెంకటాపూర్ సర్పంచ్ మేడబోయిన అశోక్ లు అన్నారు. బాలరక్ష భారత్ పూర్ ప్లే వారి ఆర్దిక సహాయంతో వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్లకార్డులతో విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంస్థ ప్రతినిధి టి. రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బడిఈడు పిల్లలు బడిలో చేరాలని, చదువుకొని వారి భవిష్యత్తును మార్చుకోవాలని సూచించారు. బడికి రాని పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రభుత్వంతో పాటు బాలరక్ష భారత్ పాటు పడటం సంతోషదాయకమని వారు తెలిపారు. కాగా ఈ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలలోని ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాలు చేపడుతూ పిల్లలు గ్రూపు ఏర్పాటు చేసి వారికి విద్యా మరియు ఆడపిల్లల చదువు గురించి వివరించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఓటు హక్కుకోసం ధరఖాస్తు చేసుకోండి

**తాహాశీల్దార్ సృజన్‌కుమార్**



**వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 24, ప్రభాతవార్త:**
మండల వ్యాప్తంగా ఉన్న పద్దెనిమిది సంవత్సారాలు నిండిన యువత మరియు వయోజనులు అయి ఓటర్ జాబితాలో పేరు నమోదు కాని వారు ఈనెల 26, 27 తేదిలలో ఎన్నికల కమీషన్ అదేశాల మేరాకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తాహాశీల్దార్ సృజన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు మండల వ్యాప్తంగా ఉన్న వారు ఈప్రత్యేక కార్యక్రమాన్ని వినియోగించుకోని ఓటరుగా నమోదు చేసుకోని ఓటు హక్కుని పోందాలన్నారు. ధరఖాస్తులను ఆరోజు మీప్రాంతంలోని పోలింగ్‌బూత్‌లో బుత్‌స్దాయి అధికారికి గాని, మీసేవా యందు గాని, స్దానిక తాహాశీల్దార్ కార్యలయంలో కాని ధరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు

## ప్రతి కుటుబానికి బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు

**కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న సీఎం కేసీఆర్**

**జెడ్పి కో -ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం**



**ఏటూర్‌నాగారం, ఆగస్టు 24, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలోని బీఆం ్ఎస్ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తు న్నాయని, కుల వృత్తులపై ఆధారపడి జీవించే వారిని ఆర్థికంగా బలపరచాలనే ధృడ సంకల్పంతో సీఎం కేసీఆర్ కుల వృత్తులను ప్రోత్సహిస్తూ ఒకొక్క లబ్దిదారుడికి రూ. 1 లక్ష ఆర్దిక సహాయం అందిస్తుందని జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించిన బీసీ బంధు చెక్కుల పంపిణీలో రైతు బంధు జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, బీఆర్ఎస్ నాయకులతో కలిసి వలియాబీ సలీం లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఏటూర్‌నాగారం మండలానికి చెందిన 13మంది, కన్నాయిగూడెం మండలానికి చెందిన 10మంది లబ్దిదారులకు బీసీ బంధు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తూ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్, ఎంపీడీఓ కుమార్, కన్నాయిగూడెం ఎంపీడీవో ఫణిచంద్ర, ఎంపీటీసీ కుమ్మరి స్వప్న చంద్రబాబు, కూనూరు మహేష్ గౌడ్, ఖాజా పాషా, కావిరి చిన్ని కృష్ణ, కొండాయి చిన్ని, పాల్గొన్నారు.

## ఇసుకరీచ్‌పై చర్యలు తీసుకోవాలని వినతి



**వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 24, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మరికాలలో నిర్వహిస్తున్న ఇసుకరీచ్ పనుల్లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు లక్ష్మీనగరం గ్రామస్తులు తాహాశీల్దార్ సృజన్‌కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈవిషయంపై ఉన్నతాధికారులకి నివేదిక పంపుతాను అని గ్రామస్తులకి తాహాశీల్దార్ తెలిపారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మాపంచాయతీ పరిధిలో ఇసుకరీచ్ ఉన్నా తమకు ఉపాధి దొరకడం లేదని లారీలకు లోడింగ్ చేసిన పనులకి వెళ్తున్నాము అని ఒక్కో లారీకి 900 వందలు ఇస్తుండగా ర్యాంప్ సిబ్బంది మాకు 600 వందల రూపాయాలే చెల్లిస్తున్నారు. అధికారులు స్పందించి తమకు తగిన విధంగా న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గౌతమి, పావని, రాంబాబుకన్నయ్య, సమ్మయ్య, సుమంత్, సిపియం నాయకులు గ్యానం వాసు, కట్ల నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సమిష్టిగా కృషిచేయాలి

## - జిల్లా కలెక్టర్ కె.శశాంక

## -రోగులకు ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలి

## -రోగులతో మాట్లాడి పనితీరును తెలుసుకున్న కలెక్టర్ శశాంక



**గార్ల, ఆగష్టు24 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24గంటలు రోగులకు అందుబాటులో ఉంటు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్యులు సమిష్టిగా కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిని, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి పలుసూచనలు, సలహాలు చేశారు. ఆసుపత్రి వైద్యాధికారులు తొలుత కలెక్టర్ శశాంకకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఆసుపత్రిలోకి రోగులు వచ్చేందుకు ద్విచక్ర వాహనాలు అడ్డులేకుండా చూడాలన్నారు. ఆసుపత్రిలో రోగులను పలకరిస్తు వైద్యసేవలు, వైద్యులు అందిస్తున్న భోజన వసతి గూర్చి అడిగి తెలుసుకొని స్వయంగా భోజనాన్ని పరిశీలించారు. పోస్ట్‌మార్టం గదిని, డైట్‌షెడ్‌లను నిర్మాణం చేపట్టాలని, 108వాహనం వచ్చేందుకు సిసిరోడ్డు పనులను త్వరిత గతిన ప్రారంభించి పూర్తిచేయాలని ఆదేశించారు. తొలుత సీతంపేట నర్సరీని కలెక్టర్ అకస్మికంగా సందర్శించి మొక్కలను వినియోగించకుండా ఉన్నతీరును చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కల నిర్వహణ వ్యక్తికి వేతనం చేయకపోవడంను సరిచేసుకోవాలని సూచించారు. పోచారం పంచాయితీలోని బృహత్ పల్లెప్రకృతి పనులను డిఆర్‌డిఓ సన్యాసయ్యతో కలసి సందర్శించి సంతృప్తం వ్యక్తం చేసి సర్పంచ్ భూక్య మోతిలాల్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో డిపిఆర్ఓ శ్రీనివాసరావు, మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, తహశీల్దార్ స్వాతిబిందు, ఎంపిడిఓ గన్నోజు రవీందర్, జిల్లా జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు వెంకటరాములు, స్థానిక ఆసుపత్రి వైద్యాధికారులు డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్, డాక్టర్ రమేష్, టిఎస్ఎంఐడిసి డిఈ శ్రీనివాస్, పిఆర్ ఏఈ కిషోర్, వైద్యసిబ్బంది, తదితరులున్నారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



**మహబూబాబాద్, ఆగస్టు24, ప్రభాతవార్త**

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ.. నేరస్థులకు శిక్షణ పడే విధంగా కృషిచేసిన బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా పోలీస్ అధికారులందరు బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. గంజాయి రవాణ, మట్కా, బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ముందస్తుగా వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానికంగా పోలీస్ అధికారులు తమ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ప్రతి ప్రాంతాన్ని నిరంతరం సందర్శిస్తూ ఉండాలని, సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి పోలీస్‌శాఖపై నమ్మకాన్ని మరింతగా పెంచాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వరబాబు, సిసిఎస్ డిఎస్పి మోహన్, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మూల్యంకనంపై విద్యార్ధులకు శిక్షణ

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ సంవత్సర మూల్యంకనంలో భాగంగా 3వ తరగతి చదువుతున్న విద్యార్థులను ముల్యంకనం చేయడానికి విద్యార్థులకు రెండురోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహంచారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ.. నిష్పక్షపాతంగా, అత్యంత విశ్వసనీయంగా, ఖచ్చితమైన మూల్యంకనం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ ముల్యంకనం ఆధారంగా విద్యారంగంపై తదుపరి కార్యాచరణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పి బిక్షపతి, సదయ్య, సంతోష్, అనిల్‌కుమార్, మురళి, సిఆర్‌పి ఉప్పలయ్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ

## పెన్షన్ పెంపు ప్రొసిడింగ్ కాపీలను పంపిణి చేసిన ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త**

దివ్యాంగులకు సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన దివ్యాంగులకు 3016 నుండి 4016 ఆసరా పెన్షన్ పెంపుదలకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే పెద్ది పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం కేసిఆర్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, మనం అడుగకుండానే 3016, ఉన్న పించను 4016 చేసిన గొప్ప ఘనత కేసిఆర్ దక్కుతుందన్నారు. నేడు నియోజకవర్గంలోని 6181 మంది దివ్యాంగులకు నెలకు 4016 చొప్పున రూ.2కోట్ల 48 లక్షల 22వేల 896 మొత్తాన్ని నేడు విడుదల చేయడం జరిగిందన్నారు. మీ అందరి దీవెనలు మన ముఖ్యమంత్రి కేసిఆర్‌కి ఎల్లవేళలా ఉండాలి. నియోజకవర్గ దివ్యాంగుల కొరకు మీటింగ్ హాల్ నిర్మాణానికి రూ. 15లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, డీఆర్‌డీఏ పీడీ, మున్సిపాలిటీ కమీషనర్, జాగృతి దివ్యాంగుల సంఘం జిల్లా అద్యక్షులు డివిజన్ అధ్యక్షులు జిల్లా నాయకులు, వివిధ మండలాల దివ్యాంగుల సంఘం నాయకులు, ఎంపిడివోలు, క్లస్టర్ బాధ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 26న చేవేళ్ల ప్రజాగర్జనను విజయవంతం చేయాలి

## ములుగు ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ఈ నెల 26న చేవేళ్లలో జరిగే ప్రజాగర్జన సభకు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కా ంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా చేవేళ్ల నియోజకవర్గం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా గర్జనకు చేపడుతున్న సభా స్థలిని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 26 వ తేదీన సాయంత్రం 4 గంటలకు ప్రజా గర్జన నిర్వహించబడుతుందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తోపాటు ఏఐసీసీ ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే హాజరవుతారని ఆమె తెలిపారు. ఈ బహిరంగ సభలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను ఖర్గే విడుదల చేస్తారని సీతక్క అన్నారు. కావున యావత్ తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై దిగ్విజయం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందించేందుకే

# ఉచితంగా గాంధీ చిత్ర ప్రదర్శన

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**



విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం గాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల కోసం జిల్లా కేంద్రంలోని 02, గణపురంలోని 1థియేటర్‌లలో గాంధీ చిత్రాన్ని ఉచితంగా ఆగష్టు 14 నుండి 24 వరకు ప్రదర్శించగా 6,850మంది విద్యార్థులు గాంధీ చిత్రాన్ని తిలకించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. థియేటర్‌ల నిర్వాహకులు, విద్యాశాఖ, సమాచార పౌరసంబంధాల శాఖ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చిత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగిందని, ఈచిత్ర ప్రదర్శన విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా నేనే పోటీచేస్తాను

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 24 ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర నియోజకవర్గానికి సంబంధించిన కాంగ్రెస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమాఏవశం ఏర్పాటు చేశారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇందిర మాట్లాడుతూ తాను ఈసారికూడా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తానని తెలిపారు. కార్యకర్తలు ఎలాంటి అపోహలు నమ్మవద్దని ధైర్యం చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఘన్‌పూర్ గడ్డపై కాంగ్రెస్‌జెండా ఎగురవేయడం ఖాయమని, ఇందులోఎలాంటి సందేహం లేదన్నారు. ప్రతీ కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి కేసీఆర్ అవినీతి సొమ్ముతో మళ్లీ ఎన్నికలకు సిద్ధం మవుతున్నారని పేర్కొన్నారు. ఒకేసారి అభ్యర్థులను ప్రకటించి నియోజకవర్గంలో డబ్బులను వెదజల్లి మళ్లీ మోసపూరిత వాగ్ధానాలతో అధికారంలోకి రావాలని ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇది కేవలం మరోసారి ప్రజలను మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని, స్థానిక టీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి తెలంగాణ ఏర్పడినాక ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలను పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. కేవలం ఎన్నికల ముందు కడియం ఎమ్మెల్యే రాజయ్య ఇద్దరూ అన్నదమ్ముల్లాగా నటిస్తూ ప్రజలను బురిడి కొట్టిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా మండల నాయకులు, ఏడు మండలాల మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల పక్షపాతి సీఎం కేసీఆర్

## వికలాంగుల ఆత్మీయ సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి

## లబ్ధిదారులకు 4016 పెన్షన్ అందజేత

**వరంగల్ ఆగష్టు 24 ప్రభాతవార్త:**

దివ్యాంగుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తిలో నిర్వహించిన వికలాంగుల ఆత్మీయ సమావేశంలో ఆయన హాజరై వికలాంగులకు పెన్షన్ పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో మంత్రిని దివ్యాంగులు శాలువాలతో సత్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రిని విమర్శించడం తగదు మంత్రి ఫౌండేషన్ ట్రస్ట్ నుండి ద్విచక్ర వాహనాలు పొందిన కొందరు దివ్యాంగులు వాహనాలు పొందిన అనంతరం ఇతర పార్టీలలో చేరి విమర్శించడం సరికారని ఇట్టి చర్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అజీమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి నాగిరెడ్డి, మండల అధ్యక్షులు పసునూరి నవీన్, జడ్.పి.టి.సి ఎం.పి.టి.సి.లతో పాటు ఇంచార్జ్ అంజయ్య, దిండు వెంకన్న, స్వామి, వీకు సోమయ్య, జూకంటి రేణుక, మంజుల, మౌలాభి, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.






# డివిజన్‌లో క్షేత్రస్థాయిలో పర్యటించిన కార్పోరేటర్

## సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన కార్పోరేటర్

## చంద్రయాన్-3 విజయానికి గుర్తుగా ఉపగ్రహ చిహ్నం బహుకరణ

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

అనుదినం అనుక్షణం తన నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలతో మమేకమై వారి కష్టాల్లో తోడుగా ఉంటూ లక్ష్యసాధనకై తపించే ప్రజానాయకుడు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అడుగుజాడల్లో తన డివిజన్ ప్రజలను కంటికి రెప్పలా కాపడుకుంటూ వారి సమస్యల పరిష్కారానికై ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే నరేందర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని 28వ డివిజన్ కార్పోరేటర్ గందె కల్పన నవీన్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్‌లో కాలనీలతో పాటు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన బాధితులను నీట మునిగిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ వీధి దీపాలు, పారిశుధ్యం తాగునీటి సమస్య, సీసీ రోడ్లు స్థానిక అవసరాలు ఇలా అనేక సమస్యలను కార్పోరేటర్ స్వయంగా స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పోరేటర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే నరేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అలాగే ప్రభుత్వం ద్వారా ముంపు ప్రాంత ప్రజలకు సహాయ సహకారాలు అందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యేను కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించి తప్పక డివిజన్‌పై ప్రత్యేక దృష్టి సారించి ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారంతో పాటు వారికి ప్రభుత్వం ద్వార సహాయం అందేలా చూస్తానని అలాగే డివిజన్‌లో నెలకొన్న స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**చంద్రయాన్-3 ఉపగ్రహ చిహ్నాన్ని బహుకరించిన గందె కల్పన నవీన్...**

అనంతరం చంద్రయాన్-3 ఘనవిజయాన్ని నెమరువేసుకుంటూ ఈ విజయం దేశం గర్వించే మహత్తర క్షణాలను పంచుకుంటూ చంద్రయాన్-3 విజయం భారత్ సరికొత్త చరిత్ర సృష్టించిదని ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతూ ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూసిన ఈ అధ్భుతవిజయం కోసం 140 కోట్ల ప్రజలు ఎదురు చూశారని ఇటువంటి శుభదినాన్ని పురస్కరించుకొని కార్పోరేటర్ గందె కల్పననవీన్ ఎమ్మెల్యే నరేందర్‌కు చంద్రయాన్ -3 ఉపగ్రహ చిహ్నాన్ని బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు సురేష్ జోషి, సోమిశెట్టి ప్రవీణ్, ఆర్టీఎ మెంబర్ గోరంట్ల మనోహర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ



**వరంగల్ ఆగష్టు 24 ప్రభాతవార్త:**

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్య నేరమని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ అన్నారు. గురువారం నగరంలోని హాస్పిటల్స్ ఆకస్మికంగా తనికీలు నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం డా.కె.వెంకటరమణ మాట్లాడుతూ ప్రతీ హాస్పిటల్స్‌లో నిర్వహించే పరీక్షలు ఫామ్ ఎఫ్, ఆడిట్, రిజిస్టర్లను, ఆన్లైన్ ఆడిట్ కచ్చితంగా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ యొక్క వివరాలను ఆన్లైన్లో పొందుపరిచి హార్డ్ కాఫీని ప్రతినెల 5వ తారీఖు లోపల జిల్లా కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఎవరైనా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే, అనవసరమైన అబార్షన్లు చేసిన అట్టి వారి పైన పిసిపి యటి ఆక్ట్ ప్రకారము చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, స్టాటిస్టికల్ ఆఫీసర్ విజయలక్ష్మి, రాజ్ కుమార్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలు అస్థవ్యస్థంగా ఉన్నా పట్టించుకోని ఎమ్మెల్యే



**నడికూడ,ప్రభాతవార్త:**

గ్రామాలు అస్థవ్యస్తంగా ఉండి ప్రజలు నానా అవస్థలు పడుతున్నా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పట్టించుకోవడం లేదని ధర్మసమాజ్ పార్టీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి పూరెల్ల రమేష్ పలు ఆరోపించారు.పాధయాత్రలో భాగంగా నడికూడ మండంలోని నార్లాపూర్ గ్రామంలో పర్యటించి గ్రామంలో ఎటు చూసినా సమస్యలతో ఊరు నిండిపోయిందని విమర్శించారు.దళిత కాలనీల్లో సరైన సీసీ రోడ్డు,డ్రైనేజీలు లేక వర్షాకాలంలో వర్షం నీరు ఇంట్లోకి వస్తుండడంతో గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.మురుగు నీరుతో అస్థవ్యస్తంగా మారిందని అన్నారు.ఊర్లో నుండి మురుగు నీరు పంట పొలాల్లోకి చేరి పంటలు నాశనం అవుతున్నాయన్నారు.ఇటీవల కురిసిన వర్షాలతో నష్టపోయిన భాదిత కుటుంబాలకు డబుల్ బెడ్రూంలు ఇప్పిస్తానని ఇంత వరకు వారికి న్యాయం చేసింది లేదని అన్నారు.ప్రతీ వర్షాకాలంలో ప్రజలు భయభ్రాంతుకు గురవుతున్నారని వారికి శాశ్వత పరిష్కారం చూపడం లేదన్నారు. గ్రామాన్ని నష్టాల భాటలో నడిపిస్తున్న అసమర్థ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించి రాజకీయ సమాధి చేసి ధర్మ సమాజ్ పార్టీని గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజు పూలమాల,జిల్లా నాయకులు గోల్కొండ రాజేష్,నియోజక వర్గ నాయకులు గోడెపాక ప్రతాప్,శనిగరపు అభిలాష్,బొల్లె శ్యామ్, తిరుపతి, రాజు, విష్ణు,రాహుల్,అమరేందర్,చుక్క శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయండి

## ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, కుడా చైర్మన్, కమీషనర్

## వరంగల్ (పశ్చిమ) నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి వరంగల్ (పశ్చిమ) నియోజకవర్గ పరిధిలో పలు పథకాల క్రింద బల్దియా, స్మార్ట్ సిటీ కుడా ద్వారా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని చీఫ్ విప్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన డీఈలు, ఏఈల వారీగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కాంట్రాక్టర్‌లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశం మేరకు ఎప్రిల్ మాసం వరకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం జరిగిందని, మే, జూన్ మాసాలకు సంబంధించి పనులు పురోగతిలో ఉన్నాయని వాటికి సంబంధించిన బిల్లులు చెల్లించడం జరుగుతుందని, హన్మకొండ జిల్లా కలెక్టర్ నోడల్ అదికారిగా నాగేశ్వర్‌ను నియమించడం జరుగుతుందని, గత పనులకుచెందిన మినేట్స్ సమాచారాన్ని నోడల్ ధికారికి అందజేయాలని, అందరం టీం వర్క్‌గా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి మంత్రి కేటీఆర్ వచ్చే అవకాశం ఉన్నందున అభివృద్ధి పనులకు సకాలంలో పూర్తి చేయాలని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనలు, ప్రారంభోత్సవాలు ఉంటాయని ఇందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని, రెండు రోజుల్లో డివిజన్‌ల వారిగా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని ఈ సందర్భంగా చీఫ్ విప్ అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నాగేశ్వర్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీపి వెంకన్న సీపీఓ అజిత్ రెడ్డి, ఆర్డీఓ రమేష్, ఈఈ రాజయ్య, కుడా ఈఈ భీమ్ రావు, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఐనవోలు,ప్రభాతవార్త**

మండలంలోని పంతిని గ్రామానికి చెందిన అనపురం రాజు ఇటీవల మృతి చెందారు.కాగా మాజీ సర్పంచ్ బరిగెల సదానందం మృతుడి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ పరామర్శలో బిఆర్ఎస్ నాయకులు షేక్ హిమామ్, గుర్రపు నరసింహస్వామి, సమ్మెట నరసింహస్వామి, బొమ్మిగాని సాయిలు,ఢిల్లీ బాబు,గద్దల రాములు,ముంజ మల్లేష్ తదితరులు ఉన్నారు.



జనగామ వార్త

# శాంతి సమైక్యతే బంజారాల తీజ్ పండుగ ప్రత్యేకత



జనగామ టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త : శాంతి సమైక్యతే బంజారాల తీజ్ పండుగ ప్రత్యేకత అని జనగామ పట్టణ రెండవ వార్డు కౌన్సిలర్ వాంకుడోతు అనిత్ అన్నారు. జనగామ పట్టణంలోని బంజారాల తీజ్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా, ఆటపాటలతో ప్రారంభమై చివరి రోజు అయిన గురువారం నాడు తీజ్ నిమజ్జనంతో పూర్తయ్యింది. ఈ మహత్తర కార్యక్రమంలో రెండవ వార్డు కౌన్సిలర్ వాంకుడోతు అనిత మాట్లాడుతూ మానవుడు సంఘజీవి, సమాజంలో అనేక సమస్యలతో ఘర్షణ పడుతూ ఉంటాడని, ఇంతటి వాతావరణంలో కూడా తమ కులదైవం అయిన సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్, మెరామ యాడి, జగదంబ మాత ఆశీస్సులతో పెళ్లికాని కన్యలు, నిష్ఠముగా ఉంటు ఈ తీజ్ పండుగను జరుపుకుంటారన్నారు. సృష్టిలో ఆడపిల్లలు బాగుండాలని వారి చదువులు బాగుండాలని మంచి భర్త రావాలని శాంతి సమైక్యత అన్ని సమస్యలకు పరిష్కార మార్గాన్ని సూచిస్తాయని తెలియచేశారు. డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ బంజార ఆచార్య వ్యవహారాలు అన్ని పాటించి వాటిని కాపాడాలని సూచించారు. ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అజ్మీరా స్వామినాయక్ మాట్లాడుతూ సమాజంలో అనేక దాడులు మాపై జరిగినా ఎవరు మమ్మలను కాపాడలేదని, మా సేవాలాల్ ఆశీస్సులే మాకు శిరోధార్యం అని అన్నారు. డాక్టర్ బాలాజీ, డాక్టర్ శంకర్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ రఘు మాట్లాడుతూ జాతీ ఔన్నత్యాన్ని అందరూ కాపాడాలని తెలియచేశారు. కార్యక్రమంలో వాసునాయక్, కిషన్‌నాయక్, హరిలాల్, దేవనాయక్, భిక్కు, గోర్సింఘ్, లచ్చిరాం, నరేష్, రాజేందర్, ఈర్య, వెంకన్న, లయన్‌రవి, వెంకటి, భీమా, మల్లేశ్, బాలు, దేవి, డాక్టర్ స్వప్నరాథోడ్, రాజమణి, మంజుల, లావణ్య, లలిత, విజయ, మీటి, అరుణ, శాంత తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయంపట్ల భారీ జాతీయ జెండాతో సంబరాలు

జనగామ టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త :



భారతదేశంలో ఉన్న కోట్లమంది ప్రజానీకం గర్వించే చంద్రయాన్ -3 విజయం సాధించిన సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలో గురువారం భారీ జాతీయ జెండాతో ఐఎస్‌ఆర్వో చంద్రాయన్-3 విజయవంతం అయినందుకు సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలు ఎర్త్ ఫౌండేషన్, మేముసైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా 50మీటర్ల జాతీయ జెండా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి హాజరై ప్రారంభించారు. జనగామ ప్రెస్టన్ గ్రౌండ్ నుంచి గాంధీ విగ్రహం వరకు జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించి ఐఎస్‌ఆర్వో చంద్రయాన్-3కి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తిక్, మేముసైతం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు తుంగ కౌశిక్, టీజీవీపీ పట్టణ అధ్యక్షుడు వెంపటి అజయ్, గిరిజన విద్యార్థి నాయకులు అనిల్‌చౌహాన్, ప్రపంచ రికార్డు గ్రహీత రుద్ర, వైష్ణవి పాఠశాల ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



## చంద్రయాన్-3 విజయంపట్ల సంబరాలు

జనగామ కల్చరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త :

చిరస్థాయిగా గుర్తుండిపోయే విజయం అందుకున్న చంద్రయాన్-3 ప్రయణాన్ని ఆద్యంతం జనగామ పట్టణంలోని ఆర్యభట్ట పాఠశాల ప్రాంగణంలో ఎల్‌ఈడీ స్ర్కీన్‌పై విద్యార్థులు వీక్షించి విజయోత్సవంలో మునిగితేలారు. ఈఘనతను పాఠశాలల్లో విద్యార్థులు వీక్షించేలా పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకుంది. ఈసందర్భంగా పాఠశాలలో స్మార్ట్ టీవీ స్ర్కీన్‌పై ప్రసారం చేసి చూపించగా, ఆద్యంతం వీక్షించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు చంద్రునిపై ల్యాండర్ మాడ్యూల్ దిగిన వీడియోని చూసి చప్పట్లతో భారత్‌మాతాకీ జై అని నినాదాలు చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సృజన్‌చంద్ర మాట్లాడుతూ ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తుందని, చంద్రయాన్-3 విజయవంతం కావడం చరిత్రలో భారతదేశం పేరును సువర్ణ అక్షరాలతో లిఖించదగిన విషయం అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు జాతిని తలెత్తుకునేలా చేశారని ఆమె కొనియాడారు. విద్యార్థులకు ఇలాంటి విషయాలపై అవగాహన కల్పించడం వల్ల వారి మేధాశక్తినిపెంచడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సృజన్‌చంద్ర, ఉపాధ్యాయులు మనోజ్, వెంకన్న, కుమార్, శ్రీనివాస్, సంతోష్, మహేష్, మాధవరావు, నవీన్, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దయన్న సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్‌నాయకులు

పాలకుర్తి, ఆగస్టు 24 ప్రభాతవార్త :



మండలంలోని తిరుమలగిరి గ్రామానికిచెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగపురం ప్రభాకర్, ఈర్ల రవి, గాదరి వేణు, గొల్లపరుశరాములు, మట్టరవి, బక్క నర్సయ్య, బక్క మహేందర్ తదితరులు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో గురువారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం, నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు తాము ఆకర్షితులమై అభివృద్ధిలో భాగస్వాములం కావడానికి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. మన ప్రాంతంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు చేస్తున్న అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో దయన్న అధిక మెజార్టీతో గెలిపించేందుకు తనవంతు బాధ్యతగా పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలియచేశారు. పార్టీలో కొత్తగా చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని మంత్రి దయాకర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తీజ్ పండుగ ఉత్సవాలు

కొడకండ్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త :



మండలంలోని జీబీ తండా గ్రామంలో తీజ్ పండగ ఉత్సవాల్లో గురువారం మంత్రి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి ట్రస్టు చైర్ పర్సన్ ఉషాదయాకర్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన సాంస్కృతిక వైభవానికి ప్రతీక తీజ్ పండుగ అని, గిరిజన మహిళలు ఆనందంగా జరపుకునే ప్రకృతి పండుగ అన్నారు. తీజ్ పండగ సందర్భంగా గోధుమబుట్టలు నెత్తిన పెట్టుకుని గిరిజనులతో నృత్యం చేసిన ఉషమ్మ ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే గిరిజన సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొని గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంజుల, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, మండల యూత్ అధ్యక్షులు దేశగాని సతీష్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మహిళలు, ప్రజలు దయన్న అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడికి బీజేపీ నాయకుల యత్నం

పాలకుర్తి, ఆగస్టు 24 ప్రభాతవార్త :



పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని, దరఖాస్తు చేసిన ప్రతీ కుటుంబానికి గృహలక్ష్మీ పథకాన్ని మంజూరు చేయాలనే డిమాండ్‌తో బీజేపీ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించారు. బీజేపీ నాయకులు క్యాంపు కార్యాలయంలోకి చొచ్చుకపోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము, దొంగరి మహేందర్, నాయకులు ఝాన్సీ, నరేందర్, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, నిరంజన్, పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్, సురేష్, రవి, నవీన్, ఉపేందర్, గణేష్, శ్రీనునాయక్, సుమన్, దినేష్, సందీప్, అశోక్, సందీప్‌రెడ్డి, సంతోష్, యాకయ్య, నర్సింహ్మాచారి, సత్తెన్న పాల్గొన్నారు.

## యువతీ యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలి

బచ్చన్నపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :



ఓటులేని ప్రతీ యువతి యువకులు ఓటు నమోదు చేసుకోవాలని బచ్చన్నపేట మండల తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. గురువారం తహసీల్దార్ విలేకరులతో మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 26, 27 తేదీలలో ప్రతీ పోలింగ్ కేంద్రంలో మొదటి స్పెషల్ క్యాంపెనింగ్ వచ్చెనెల సెప్టెంబరు 2 శని, ఆదివారం రెండవ స్పెషల్ క్యాంపెనింగ్ జరుగుతాయని అన్నారు. ఇందుకు గాను ప్రనతీ బూత్‌స్థాయి అధికారి వారి వారి పోలింగ్ కేంద్రాలలో ఉదయం9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారని, ఈ స్పెషల్ క్యాంపెన్‌లో ఓటరు నమోదు కొరకు ఫారం-6, తొలగింపులకు ఫారం-7 సవరణలకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. బచ్చన్నపేట మండలంలోగల కొత్త ఓటరు నమోదులు తొలగింపులు, సవరణల నిమిత్తం మీ గ్రామాలలో గల పోలింగ్ కేంద్రంలో బూత్‌స్థాయి అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# విలేకరులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి : ఎమ్మెల్యే సీతక్క

**కేసీఆర్ ఇచ్చిన హామీల్లో**

**డబుల్ బెడ్‌రూం ఇల్లు**

**9సంవత్సరాలు గడుస్తున్నా**

**విలేకరులను**

**పట్టించుకోని ప్రభుత్వం**

*మంగపేట ఆగస్టు24, ప్రభాతవార్త*

గత 30సంవత్సరాలకుపైగా విలేరులుగా పని చేస్తున్న విలేకరులకు ఇళ్ళ స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇస్తామని తెలిపిన సీఎం కేసీఆర్ 9సంవత్సరాలు అయినా నేటికీ ఆహామీని నేరవేర్చ లేదని పని చేస్తున్న విలేకరులకు అందరికీ ఇళ్ళ స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు. మంగపేట మండలంలోని కమలాపురంలో సీతక్కకు మంగపేట మండల విలేరులు కలిసి తమకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ళు కెటాయించాలని మంగపేట



వర్కింగ్ జర్నిలిస్ట్‌ల యూనియన్ అధ్యక్షులు వేమా సురేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ వీరయ్య ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంగపేట మండలంలో గత 30సంవత్సరాలకుపైగా విలేకరులు పని చేస్తున్నామని నిత్యం ప్రజా సమస్యలులపైనే పోరాటం చేస్తున్నామని మాకు న్యాయంగా కెటాయించాల్సిన ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇల్లు ప్రభుత్వం, అధికారులు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని ఇప్పటికే మండలంలోని చాలా మంది విలేకరులు రిటైర్మెంట్ అయినారని వారు ఒక్క ఇంటి స్థలం కూడా సాధించుకో లేక పోయారని నాయకులు కేవలం మాటలు మాత్రమే చెప్తున్నారని తమకు న్యాయంగా కెటాంచాల్సిన ఇంటి స్థలాలు కెటాయి ంచడంలో సహకరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీతక్కకు తెలిపారు. ఈసమస్య తనకు ఎప్పుడో తెలుసునని ప్రభుత్వం విలేకరుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వందలాధి ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే ప్రభుత్వం, అధికారులు పట్టించుకోరు కానీ విలేకరులకు ఇంటి స్థలాలు ఇవ్వాలంలే సవాలక్ష రూల్స్ ఉంటాయని సోమవారం ములుగు జిల్లా కలెక్టర్‌తో మీ సమస్య గురించి మాట్లాడదాం అని విలేకరులు అందరూ ములుగు రావాలని సీతక్క విలేకరులకు తెలిపారు. ఈకార్యక్రమంలో గౌరవ సలహాదారులు, విలేకరులు వడ్లకొండ శ్రీనివాస్, మేడ ఆదినారాయణ, అక్కపెల్లి నరేష్, ఈసంపెల్లి సురేందర్, కె.వెంకటాచారి, ఎండీ రఫి, పొలసాని శ్రీనివాసరెడ్డి, కురుమెళ్ళ శ్యామ్‌కుమార్, ఇప్పాలపెల్లి రమేష్, ఇప్పాల నరేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి సన్నిధిలో వరలక్ష్మీ వ్రతం

*చిల్పూర్, ఆగస్టు 24 ప్రభాతవార్త :*

శ్రావణ శుక్రవారం రోజున సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం, చిల్పూరు గుట్ట ఆలయంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, భక్తులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ వ్రతం ఆచరించి స్వామివారి ఆశీసునసలు పొందాలని ఆలయ కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు,కోరారు. కార్యక్రమంలో సభ్యులు, అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

## గాంధీభవన్‌లో జనగామ అసెంబ్లీ టికెట్‌కోసం పొన్నాల దరఖాస్తు

*జనగామ, ఆగస్టు 24 ప్రభాతవార్త :*



టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య తరుపున గాంధీభవన్‌లో గురువారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్‌కు జనగామ నియోజకవర్గంలోని పట్టణ, అన్ని మండలాల అధ్యక్షులు, జడ్పీటీసీలు, జిల్లా నాయకులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్, బీసీ సెల్ మైనార్టీ సెల్ యూత్‌కాంగ్రెస్, కిసాన్‌సెల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు వ్యక్తిగత, రాజకీయ పూర్తివివరాలతో దరఖాస్తుఫారాలను అందచేశారు.

## గురుకులంలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

*వరంగల్, ఆగస్టు 24 ప్రభాతవార్త :*

హంటర్ రోడ్డులోని ధర్మసాగర్ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల(బాలికలు) మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎస్సీ-6, సీసీ-1, బీసీ-2, ఎస్టీ-1, మైనార్టీ-1, ఓసీ-1 మొత్తం 12, బైపీసీలో సీసీ-1, బీసీ-3, ఎస్టీ-1, మైనార్టీ-1, ఓసీ-1 మొత్తం 7 మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న సోమవారం ఉదయం 10గంటల నుంచి 5గంటల వరకు కళాశాలలో విద్యార్థినిలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినిలందరు 10వ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్‌తో హాజరు కావాలని సూచించారు. అడ్మిషన్లు మెరిట్ ప్రకారం ఉంటాయని, ఈ అవకాశాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ బీసీ బంధు ఇవ్వాలి

**బీసీ బంధులో అవకతవకలు**

**కలెక్టర్ విచారణ జరిపించాలి**

*మంగపేట ఆగస్టు24, ప్రభాతవార్త*



రాష్ట్రంలో ఏప్రాతిపాధికన బీసీ బంధు లబ్ధిదారుల ఎంపిక జరిగిందో జిల్లా కలెక్టర్, బీసీ వెల్‌ఫేర్ అధికారి వివరణ ఇవ్వాలని కాంగ్రేస్ పార్టీ మంగపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ గురువారం మంగపేట మండల కేంద్రంలో డిమాండ్ చేశారు. గురువారం మంగపేట మండల కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెనుక బడిన తరగతులకు కుల వృత్తుల అభివృద్ధి కోస ం అందిస్తున్న బీసీ బంధు ఎంపికలో అవకతకలు జరిగాయని మంగపేట మండలంలో పూర్తిగా 37మంది అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని ప్రభుత్వ సంక్షేమ ఫలాలు బీసీ కులంలో ఉన్న సబ్‌కులాలను పరిగనలోకి తీసుకుని అర్హులైన వారికి ఈపథకం వర్తించే విధంగా ఉండాలని మండలానికి చెందిన అధికారులు ప్రభుత్వానికి ఏజంట్లుగా మారి కేవలం బిఆర్ఎస్ నాయకులకు మాత్రమే బీసీ బంధుకు ఎంపిక చేయడం దేనికి నిదర్శనమని విమర్శించారు. అసలు ఇది బీసీ బంధునా లేక బీఆర్ఎస్ బంధా అని అధికార పార్టీ నాయకులు, అధికారులు సమాధానం చేప్పాల్సిన అవసరం ఉందని ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ బీసీ వెల్‌ఫ్పేర్ అధికారి బీసీలకు వివరణ ఇవ్వాలని ఏప్రాతిపధికన ప్రకారం లబ్ధిదారుల ఎంపిక జరిగిందో చెప్పాలని బహిరంగంగా వేలాధి ధరఖాస్తులు తీసుకున్నా. గ్రామానికి ఒక్కటి ఇచ్చి చేతులు దులుపు కున్నారు అని. ములుగు నియోజక వర్గంలో ధరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ బీసీ బంధు ఇవ్వాలని లేని యెడల కాంగ్రేస్ పారీ ట పక్షాన కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ ్యక్షులు మైలా జయరాంరెడ్డి, జిల్లా హ్యూమన్‌రైట్స్, ఆర్‌టీఐ చైర్మెన్ బండా జగన్మోహన్‌రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా సెక్రేటరి తూడి భగవాన్‌రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, నర్రా కిషోర్, మైనార్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు మహాబూబ్‌ఖాన్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, మండల కార్యదర్శ ఎంపెల్లి సమ్మయ్య, మురుకుంట్ల నరేందర్, చాద మల్లన్న, హిదయతుల్లా, కొమురం బాలన్న, మైప లాలయ్య, బోడ బోరయ్య, గుగ్గిళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## మొదలైన ఉత్సవాలు.. కదలిన రథం

*కొడకండ్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త :*



వల్మిడి శ్రీసీతారాముల స్వామివారి ఆలయప్రతిష్ఠా ఉత్సవాలలో భాగంగా గురువారం లక్ష్మక్కపల్లి శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో స్వామివారి ఆలయంలో లక్ష్మక్కపల్లి గ్రామానికి ప్రచారానికి తరలించారు. పసుపు, కుంకుమతో పూజ నిర్వహించిన మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ జెండా ఊపి రథాన్ని లక్ష్మక్కపల్లి గ్రామంలో వెంకటేశ్వర నామస్మరణ మధ్య తరలించారు. వల్మిడి గ్రామంలో సెప్టెంబరు 4న జరగబోయే సీతారాముల ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమానికి హాజరు కావాలని కోరుకుంటు ఇంటింటికి తిరిగి బొట్టుకుంటు ప్రచారం చేస్తూ ప్రతీ ఒక్కరు రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిలాన, మండల ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

*బచ్చన్నపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :*



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు జనగామ జిల్లా రైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో బచ్చన్నపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్ అహ్మద్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్టు చేయూత

*పాలకుర్తి, ఆగస్టు 24 ప్రభాతవార్త :*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనుమరాలు లొంక అండమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో బాధిత కుటుంబానికి అమ్మచారిటబుల్ ట్రస్టు చేయూత అందించారు. గురువారం బాధిత కుటుంబాన్ని అమ్మ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జనరల్ సెక్రటరి యతిపతి శ్రీకాంత్, జీడి హరీష్‌లు పరామర్శించి మృతురాలు కుటుంబ సభ్యులకు దాత సహకారంతో 50కిలోల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందచేశారు. ఈసందర్భంగా ట్రస్టు ప్రతినిధులు మాట్లాడుతూ పేద కుటుంబాలకు సహాయం చేయడానికి ముందుకు వచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్‌నాయకులు యాకసోమయ్య, ఎండి.సలీం పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ప్రెస్ క్లబ్ అడ్‌హక్ కమిటీ కన్వీనర్‌గా మంతెన సమ్మయ్య

**-జడ్పీ హాల్‌లో సమావేశమైన జర్నలిస్టులు**

**-పాల్గొన్న టియుడబ్ల్యుజే హెచ్-143, ఫెడరేషన్ నాయకులు**

**-ఇండ్ల స్థలాల తీర్మాణంకై ఫై(5)మెన్ కమిటీ ప్రతిపాదన**

*భూపాలపల్లి రూరల్, ఆగష్టు 24, ప్రభాతవార్త*



భూపాలపల్లి కాకతీయ ప్రెస్‌క్లబ్ నూతన అడ్‌హక్ కమిటీ కన్వీనర్‌గా మంతెన సమ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో టియుడబ్ల్యుజే హెచ్-143, ఫెడరేషన్ సంయుక్తంగా జర్నలిస్టుల సమావేశం నిర్వహించింది. దీంట్లో ప్రధానంగా ఇండ్ల స్థలాల అంశం, అడ్‌హక్ నూతన కమిటీ నిర్మాణం అంశాలపై చర్చ జరిగింది. మెజార్టీ జర్నలిస్టుల అభిప్రాయం ఆమోదం మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. దీంట్లో కో-కన్వీనర్‌లుగా ఫెడరేషన్ అధ్యక్షులు పరకాల సమ్మయ్య గౌడ్, కొల్లోజు రంజిత్, భూమిరెడ్డి, తిక్క ప్రవీణ్ ఎన్నిక కాగా, కమిటీ సభ్యులుగా మహమ్మద్ వలీ, క్యాతం వెంకటేశ్వర్లు, మోకిడి చిరంజీవి, పాలకుర్తి మధు, బండారి రాజు, రాపర్తి పవన్, ఇమ్రాన్, మురళి, సాంభమూర్తి, చంద్రమౌళిలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తుందని తెలిపారు. సమస్యల సాధన కోసం తమవంతు పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. ఈకమిటీ ప్రెస్ క్లబ్ ఎన్నికల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇండ్ల స్థలాల కోసం ఫై(5)మెన్ కమిటీ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐఅండ్‌పిఆర్ నుంచి గుర్తింపు పొందిన మూడు ట్రేడ్ యూనియన్‌లతో ఒక ఫైవ్‌మెన్ కమిటీ వేయాలని నిర్ణయించారు. ఫైమెన్ కమిటీ ఇండ్ల స్థలాల అంశంపై తీర్మాణాలు చేస్తుందని ప్రకటించారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి ఈకమిటీ పని చేస్తుందని నిర్ణయం తీసుకున్నారు.

## ఒగ్గు పూజారిని సన్మానించిన డైరెక్టర్

*భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త*



ఒగ్గు పూజారుల సంఘం భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు అమృత అశోక్ కురుమను తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరిక్రిష్ణ అవార్డు అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. రవీంద్ర భారతి హైదరాబాద్‌లో ఒగ్గు కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒగ్గు రవి ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. రాష్ట్ర అద్యక్షులు ఒగ్గు ధర్మయ్య, భూపాలపల్లి జిల్లా అద్యక్షులు కంచు రాజయ్య, కోశాధికారి కంచు రాజేందర్, సలహాదారులు కంబాల రాజయ్య, సహాయ కార్యదర్శి ముస్కె నాగరాజు పాల్గొన్నారు.

## హెచ్ఎంలకు ఉన్నతి శిక్షణ కార్యక్రమం

*భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులకు జిల్లా కేంద్రంలో రెండవ విడత ఉన్నతి శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రాంకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ప్రస్తుత విద్యా పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈ విద్యా సంవత్సరం నుండి ఆయా తరగతులకు చెందిన సామార్థ్యాల సాధన కోసం అందుకు అవసరమైన కనీస స్థాయి సామార్థ్యాల సాధనతో ప్రారంభించి ఇందుకోసం కార్యాకరణ ప్రణాళికలను ప్రభుత్వం రూపోందించిందని అన్నారు. విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. క్వాలిటీ కోఆర్డినేటర్ కాయిత లక్ష్మణ్, గణపురం, రేగొండ, మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల మండలాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం

*భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో సామార్థ్యం ఎంత వరకు సాధించబడు తున్నాయో తెలుసుకునేందుకు స్టేట్ లెవల్ అసెస్మెంట్ ప్రోగ్రాం నిర్వహించటం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రాంకుమార్ అన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో గురువారం డిగ్రీ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 28, 29, 30 తేదీలలో ఎంపిక చేయబడిన ప్రాథమిక పాఠశాలల్లో రాష్ట్ర స్థాయి అసెస్మెంట్ ప్రోగ్రాం నిర్వహించబడుతుందని, విద్యార్థులు పారదర్శకంగా సర్వే నిర్వహించాలన్నారు. భవిష్యత్‌లో ఎలాంటి కార్యక్రమాలు రూపోందించాలో తెలుస్తుందని, మనం అవసరాల మేరకు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలో తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటి కో ఆర్డినేటర్ కాయిత లక్ష్మణ్, మాస్టర్ ట్రేనర్స్ జివివి ప్రసాద్, కే నాగరాజు, తౌటం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రూ. 50 కోట్ల నగర అభివృద్ధి

*భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.50 కోట్లతో భూపాలపల్లి పట్టణ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ వెల్లడించారు. మున్సిపాలిటి కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ఫిబ్రవరిలో పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ పర్యటనలో భాగంగా భూపాలపల్లి పట్టణ అభివృద్ధి కోసం 50 కోట్లను విడుదల చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికే 30 కోట్లను విడుదల చేయగా అట్టి పనులకు టెండర్లు పూర్తి చేయటం జరిగిందని అన్నారు. త్వరలో అట్టి పనులు ప్రారంభించటం రుగుతుందని వెల్లడించారు. అంతే కాకుండా మిగిలిన 20 కోట్ల టియుఎఫ్ఐడిసి నిధులకు పరిపాలనపరమైన అనుమతులు ఇవ్వటం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నిధులను విడుదల చేసిన సీఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డిలకు ప్రత్యేక దన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్‌లు ధార పూలమ్మ , చల్లా రేణుక, ఎడ్ల మౌనిక శ్రీనివాస్, నాగుల శిరీషదేవేందర్‌రెడ్డి, జక్కం రవికుమార్, సజ్జనపు స్వామి, ముంజంపల్లి మురళీధర్, ముంజాల రవీందర్, పిల్లలమర్రి శారదనారాయణ, కురిమిల్ల రజిత శ్రీనివాస్, కొక్కుల స్వరూపరాణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి..

*మొగుళ్లపల్లి, ఆగష్టు 24, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసకువెళ్లాలని బిజేపి గోవా ఎమ్మెల్యే ఉల్హాస్ యశ్వంత్ తుయౌంకర్ జి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు చేవ్వ శేషగిరి అధ్యక్షతన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా గోవా ఎమ్మెల్యే, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. బిజేపి కేంద్ర నాయకత్వం ఆదేశాల మేరకు, ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో బూత్‌స్థాయి నుంచి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి బూత్ స్థాయిలో ప్రతి గడపగడపకు అర్హులందరికీ తెలియజేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుల పని చేస్తే రానున్న రోజుల్లో విజయం మనదే అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ మన లక్ష్యమని ముఖ్య అతిధిగా వచ్చిన గోవా ఎమ్మెల్యే ఉల్హాస్ యెంకర్ జీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందో ప్రజలకు వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రాంచంద్రారెడ్డి, చందుపట్ల సత్యపాల్ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు బండారి రవీందర్, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ మైనార్టీ సెల్ చైర్మన్‌గా ఫాజిల్

*భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త*



భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్‌గా యండి ఫాజిల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియామక పత్రాలను టీపీసీసీ మెంబర్, భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణరావు, డీసీసీ అద్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి అందజేశారు. తన నియామకంకు సహకరించిన ఎంఎల్ఏ శ్రీధర్‌బాబు, గండ్ర సత్యనారాయణరావు, అయిత ప్రకాష్‌రెడ్డి, అబ్దుల్ సోహెల్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు నష్ట పరిహారం చెల్లించడంలో జాప్యం ఎందుకు..!

*చిట్యాల, ఆగష్టు 24, ప్రభాతవార్త*



మండలంలో గత నెలలో కురిసన అతి భారీ వర్షాలకు పంటలు, భూములు కోల్పోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుందో దోహద పడడం లేదని మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పాలకుర్తి శ్రీనివాస్, కమిటీ సభ్యుడు కర్ణాటకపు సమ్మయ్యలు అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో పంటలు, భూములు వరద కోతకు గురైన భూములను వారు గురువారం సందర్శించి, రైతు ధీన పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎం కొత్తపల్లి గ్రామ శివారులోని దోమర్ల చెరువుకు గండిపడి గోపాలపురం గ్రామ రైతుల సుమారు 2వందల ఎకరాల భూమి కొట్టుకుపోయి ఇసుక మేటలు పెట్టిన పరిస్థితులను వారు నేరుగా సందర్శించి, పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. రైతులు, వ్యవసాయ కూలీలు పంటలపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. అతి భారీ వర్షాల కారణంగా సుమారు రెండు వందల ఎకరాల రైతుల భూములు చెరువు తెగడం వల్ల కోతకు గురై రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. చెరువుకు గండ్లు పడి నెల దాటుతున్నప్పటికీ నేటికీ మరమ్మతులు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దంపడుతుందని విమర్శించారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెగిన చెరువుకు గండ్లు పూడ్చి, పంటలు భూములు కోల్పోయిన రైతాంగానికి ఎకరాకు రూ.20వేల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. వారివెంట రైతులు మూల శంకర్ గౌడ్, దోగ్గిల నరసయ్య, దూడపాక పోచయ్య, దాసరి రఘుపతి, శాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్న ఎమ్మెల్సీ

## -పార్టీ అధినేత మాట బేఖాతర్

### -అనుచర వర్గంతో రహస్యభేటీలో ఎమ్మెల్సీ

మహబూబాబాద్, ఆగస్టు24, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఇటీవల ప్రకటించిన పార్టీ టికెట్‌లలో మహబూబాబాద్ నియోజకవర్గానికి సిట్టింగ్‌లో ఉన్న ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌కే టికెట్ కేటాయించిన విషయం విదితమే. దీంతో మానుకోటకు చెందిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పావులు కదుపుతూ రాహస్యబేటీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ రహస్యబేటీ



ఆంతర్యం ఎంటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక వైపు పార్టీ అధినేత సిఎం కేసీఆర్ అసమ్మతులను బుజ్జగించి పార్టీ టికెట్ కేటాయించిన వారికే సహకరించాలని ఆదేశాలు జారిచేయగా వాటిని భేఖాతర్ చేస్తూ ఎమ్మెల్సీ తన అనుచర వర్గంతో సమావేశాలు ఏర్పాటు చేస్తుండడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని సర్వేలను క్రోడీకరించి గెలుపుగుర్రాలకే టికెట్‌లు ఇచ్చారని సమాచారం. పార్టీలో అంతా సమంజసంగా జరుగుతున్న తరుణంలో ఎమ్మెల్సీ తీరుతో నియోజకవర్గ కార్యకర్తల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి నష్టం కలిగేలా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఇదివరకే సిఎం కేసీఆర్ చెప్పగా ఇప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాల్సిందేనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ చర్చకు తెరపడాలంటే కొన్నిరోజులు ఆగాల్సిందే.

## సకాలంలో బియ్యం సప్లై చేయాలి

సీరోలు, ఆగస్టు24, ప్రభాతవార్త



మండలంలోని రేషన్‌డీలర్లు సకాలంలో ప్రజలకు రేషన్‌బియ్యం అందజేయాలని సీరోలు ఎస్సై రమాదేవి తెలిపారు. గురువారం అకస్మికంగా మండలంలోని ఉప్పరగూడెం, తాళ్లసంకీస, మొద్దులగూడెం గ్రామాల్లో రేషన్‌షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అవకతవకలకు చోటులేకుండా లబ్ధిదారులకు రేషన్ బియ్యాన్ని అందజేయాలన్నారు. ప్రతి నెల తనిఖీలు ఉంటాయని ఎస్సై తెలిపారు.

## ఆసుపత్రి అద్దాలు ధ్వంసం చేసినవారిపై కఠిన చర్యలు

కురవి, ఆగస్టు24, ప్రభాతవార్త



మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం కిటికీ అద్దాలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గురువారం సీరోలు ఎస్సై రమాదేవి ఆసుపత్రికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి అద్దాలను ధ్వంసం చేసిన వారిని త్వరలోనే పట్టుకుంటామని అన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు, ఆకతాయి చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఆమె వెంట ఏఎన్‌ఎం కళ్యాణి, ఆశాలు లైల, సునిత తదితరులు ఉన్నారు.

## వీరభద్రున్ని దర్శించుకున్న ఒరిస్సా ఎమ్మెల్యే



కురవి, ఆగస్టు24, ప్రభాతవార్త

భద్రకాళి సమేత వీరభద్రస్వామిని గురువారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన శాసనసభ్యుడు బూధాన్ ముర్మ్ గురువారం దర్శించుకున్నారు. అనంతరం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బూత్‌స్థాయి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు కలసి పనిచేసి బిజెపి పార్టీ అభివృద్ధికోసం పాటుపడాలన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగులోతు దేవికనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్‌గౌడ్, కొణతం పెంటయ్య, నర్సింగం అశోక్, కోడి రామకృష్ణ, మాలోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయిపాపన్నగౌడ్ జీవితం స్ఫూర్తిదాయకం



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు24, ప్రభాతవార్త

బహుజనులందరికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవితం స్ఫూర్తిదాయకం అని మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి సందర్భంగా గురువారం పద్మశాలిభవన్‌లో జిల్లా కమిటీ అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నిజాం రాజరీక పాలనను వ్యతిరేకిస్తూ బడుగుబలహీన వర్గాలను కూడగట్టుకొని రాజ్యాధికారం కోసం తిరుగబడిన దీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఆనాడు జైల్లో ఉండి గెరిల్లా సైన్యాన్ని తయారుచేసుకొని గొల్కొండకోటను మొట్టమొదటిసారిగా స్వాదీన పర్చుకున్న మహాయెధుడు సర్వాయిపాపన్న అని అన్నారు. అలాంటి మహీవీరుని జీవితచరిత్రను అన్ని తరగతుల పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. పాపన్న జీవితం నేటి తరాలకు ఆదర్శప్రాయం అని అన్నారు. కులమతాలకు అతీతంగా పోరాడి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తనూరి శ్రీనివాస్‌గౌడ్, ముత్యం వెంకన్నగౌడ్, సమ్మెట వెంకన్నగౌడ్, గోపగాని వెంకట్‌గౌడ్, మంద రామారావు గౌడ్, బుడిగే భద్రసేనగౌడ్, లింగాల వీరభద్రంగౌడ్, బొమ్మగాని మహేష్‌గౌడ్, గడ్డంసమ్మయ్య,మద్దెల శ్రీనివాస్ గౌడ్, సదానందంగౌడ్, సంజీవగౌడ్, బైరు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## అనాధపిల్లలకు దుప్పట్లు పంపిణి



గార్ల, ఆగష్టు24 ప్రభాతవార్త:

స్థానిక బాలభవన్ అనాధపిల్లలకు జస్టిఫర్ లివింగ్ సొసైటీ సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గండి సీతారాములు, గీత దంపతులు గురువారం టిడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అద్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, మేజర్‌సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ముఖ్యఅతిధులు పాల్గొని వారి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణి చేశారు. తొలుత అనాధపిల్లలకు అన్నదానం ఏర్పాటు చేసి అనంతరం దుప్పట్లు పంపిణి చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు సమాజంలో నిరుపేదలు, అనాధలకు తమ వంతుగా సహాయం అందించాలనే లక్ష్యంగా సంస్థను ఏర్పాటు చేసి గత 8సంవత్సరాలుగా సమాజంలో సేవలు అందించడం అభినందనీయమన్నారు. సంస్థయొక్క లక్ష్యాలను ఆదర్శంగా తీసుకొని సమాజసేవకు యువత ముందుకు రావాలని వారు కోరారు. అనంతరం అతిధులు, బాలభవన్ పాఠశాల యాజమన్యంను సంస్థ దంపతులు శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాద్యక్షులు షేక్ బుడాన్, సహాయకార్యదర్శి రావూరి ప్రశాంత్, కాంగ్రేస్‌పార్టి నాయకులు జవ్వాజి శ్రీనివాస్, శేరిపురం మాజిసర్పంచ్ జిగట వెంకన్న, ఖమ్మం సీనియర్ జర్నలిస్ట్ మణికుమార్, పాఠశాల ఉపాద్యాయులు, సిబ్బంది ఫక్కి దిలీప్, కిరణ్‌కుమార్, శేఖర్, శ్రావణి, కవిత, విద్యార్థులు, తదితరులున్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## అర్హులందరికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలి

మరిపెడ, ఆగస్టు24, ప్రభాతవార్త

అర్హులైన నిరుపేదలందరికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గృహలక్ష్మి పథకం కేవలం బిఆర్ఎస్ కార్యకర్తలకే కాకుండా పార్టీలకతీతంగా అర్హులందరికి అందేవిధంగా చూడాలన్నారు. మండలంలో అధికసంఖ్యలో వ్యవసాయ కూలీలు ఉన్నందున భూమిలేని వారికి మూడెకరాల సాగుభూమి పంపిణీ చేయాలన్నారు. ఎన్నికిల హామీలను అమలు చేయడంలో సిఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి గృహలక్ష్మి పథకం లబ్ధి మొత్తాన్ని రూ.5లక్షలకు పెంచాలని లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దొంతు సోమన్న, వీర్న, మల్లయ్య పాల్గొన్నారు.

## సర్వే ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి



కురవి, ఆగస్టు24, ప్రభాతవార్త

గృహలక్ష్మి, బిసి రుణాల లబ్ధిదారులను సర్వే ఆధారంగా జిల్లా అధికారుల లాటరీ పద్ధతిలో ఎంపిక చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. గృహలక్ష్మి, బిసి, మైనార్టీ రుణాల కోసం అధికారులు సర్వే నిర్వహిస్తుండగా మరో పక్క గులాబిపార్టీ నేతలు వారి అనుచరులను లబ్ధిదారులుగా గుర్తించి ఎమ్మెల్యే ద్వారా ఎంపిక చేసుకోవడం అర్హులైన పేదలను మోసం చేయడమే అన్నారు. ఎన్నికల ముందు ఇలాంటి చౌకబారు ఎత్తుగడలతో ప్రజలను దగా చేయాలని చూస్తే వారు త్వరలో తమ ఓటుహక్కు ద్వారా తగిన బుద్ధి చెప్తారని హితవుపలికారు. ఇప్పటికైనా అధికారులు చేపట్టిన సర్వే ఆధారంగా అసలైన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ ఎంపిక చేసి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పొగుల శ్రీనివాస్‌గౌడ్, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నెవెంకన్న, దూదికట్ల సారయ్య, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో కలశ కుంకుమ పూజ



గార్ల, ఆగష్టు24 ప్రభాతవార్త:

వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీలక్ష్మినారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం మహిళలచే సామూహిక లక్ష్మి సహస్రనామ కలశ కుంకుమ పూజ నిర్వహించబడునని ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మినారాయణచార్యులు గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. శ్రావణమాసం సందర్భంగా మొదటి శుక్రవారం వరలక్ష్మివ్రతం పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతియేటా ఆలయలంలో అమ్మవారలకు మహిళలచే కుంకుమ పూజ నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం 4గంటలకు కుంకుమ పూజాకార్యక్రమంలో మహిళలు మంగళహారతులు, పూజాసామాగ్రితో పాల్గొని అమ్మవారి కృపకు ప్రాప్తులు కాగలరని ఆయన తెలిపారు.

# ఎవరెన్ని కుట్రలు పన్నినా గెలిచేది శంకర్‌నాయకే



నెల్లికుదురు, ఆగష్టు 24, ప్రభాతవార్త

జన హృదయనేత,మానుకోట నియోజవకర్గ అభివృద్ధి ప్రధాత స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌ను,మహబాద్ శాశన సభ్యులుగా ముచ్చటగా మూడోసారి అఖండ మేజారిటితో గెలిపించుకుని,ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను మంత్రిగా చూడాలనే లక్ష్యంతో నేడు నియోజకవర్గ ప్రజలు ఉవ్విల్లుగుతున్నారని,కానీ ఎవరెన్ని కుట్రలు పన్నినా గెలిచేది శంకర్‌నాయకే అని దళితసంఘం సీనియర్ నాయకులు దండంపెల్లి సైదులు అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ... ఎమ్మెల్యే శంకర్‌నాయకే టికెట్ రావడం పట్ల సంతృప్తి ఉందన్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు పుష్పగుఛ్ఛాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బిర్రు యాకయ్య,ఇసంపెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పశువులకు గాలికుంటు వ్యాదికి టీకాలు

ఇనుగుర్తి,ఆగష్టు 24, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గాలికుంటు వ్యాదిపై పశువులకు టీకాలు ఇచ్చినట్లు స్థానిక వశువైద్యాధికారి అనీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పశువులకు ముందస్తుగా గాలికుంటు వ్యాది రాకుండా ప్రభుత్వం ఉచితంగా టీకాలు అందచేస్తున్నందున పశువుల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మౌనిక, ప్రశాంత్,రాజేందర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే సిఎం కేసిఆర్ లక్ష్యం

నర్సింహులపేట, ఆగష్టు 24, ప్రభాతవార్త



గ్రామాల్లో గల్లిగల్లికి అంతర్గత రోడ్లను వేస్తు,ఎంతో సుందరంగా తీర్చిదిద్దుతూ, గ్రామాల అభివృద్దే సిఎం కేసిఆర్ లక్ష్యమని సర్పంచ్‌ల మండల ఫోరం అధ్యక్షులు మేర్గు శంకర్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని ముంగిమడుగు గ్రామానికి గతంలో సిఎం మహబాద్ కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభం సందర్భంగా సమావేశంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక నిధులను మంజూరి చేయడంతో,నేడు రూ.10లక్షల సిసిరోడ్డు పనులను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్,పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు క్షమాపణ చెప్పాలి

తొర్రూరు,ఆగష్టు 24,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎస్టీల వర్గీకరణ చేస్తామని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే గిరిజన సమాజానికి క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ గిరిజన సమన్వయ కమిటి మండల అధ్యక్షుడు ధరావత్ జైసింగ్ నాయక్ అన్నారు.గురువారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గిరిజన కమిటి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని గిరిజనుల మధ్య విద్వేషాలు సృష్టించేలా,అన్నదమ్ముల లాంటి గిరిజనుల మధ్య చిచ్చుపెట్టేలా వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.టిపిసిసి అధ్యక్షుని హోదాలో రేవంత్ రెడ్డి ఇలాంటి చౌకబారి వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు అని విమర్శించారు.రాబోయే ఎన్నికల్లో గిరిజన సమాజం తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ స్వామి నాయక్,మండల గిరిజన వర్కింగ్ ప్రెసిడెంట్ కిషన్ నాయక్,కౌన్సిలర్ గుగులోత్ శంకర్,నాయకులు సోమ్లానాయక్,బోజ్యా నాయక్,బాలు,జగన్ అరుణ్,అశోక్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## వెలికట్టే గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

తొర్రూరు రూరల్, ఆగష్టు24, ప్రభాతవార్త

మండలంలోని వెలికట్టే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన కమిటీని నియోజకవర్గ అభ్యర్ది ఝాన్సీరాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామపార్టీ అధ్యక్షునిగా ప్రతికంఠం దేవేందర్‌రాజ్, ఉపాధ్యక్షునిగా కనుకుంట్ల కుమారస్వామి, వడ్లకొండ యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ రాజ్‌కుమార్, కోశాధికారిగా చామకూరి ఉప్పలయ్య, సహాయ కార్యదర్శులుగా కొమ్ము కృష్ణ, మడిపెద్ది మహేష్, బిసి సెల్ అధ్యక్షులుగా కొమ్ము శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా బందు సంజీవ, కిసాన్‌సెల్ అధ్యక్షునిగా కొమురెల్లి, మహిళ అధ్యక్షురాలిగా దికొండ రాధిక, ఎస్టిసెల్ అధ్యక్షునిగా బానోత్ వెంకన్న, యూత్ ప్రసిడెంట్‌గా వీరమనేని రమేష్, యూత్ ఉపాధ్యక్షునిగా మహేష్, సహాయ కార్యదర్శిగా ఆనేపురం మధుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము వెంకటేశ్, కోశాధికారిగా చిర్ర అఖిల్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా సోమయ్య, సుధాకర్, ఈశ్వరయ్య, శ్రీనివాస్, మల్లేష్, మహిళలు కొమ్ము మంజుల, అలివేలు, సునిత, చంద్రకళ, రేణుకలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ కన్వీనర్ సుంచు సంతోష్, ఎడ్ల వెంకట్‌రరెడ్డి, తంగళ్లపల్లి సోమసత్తయ్యచారి, శీలం కనకమహాలక్ష్మి, దికొండ మధు, కొండం ఉపేందర్‌రెడ్డి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయం అద్భుతం

జఫర్‌గడ్, ఆగష్టు 24 ప్రభాతవార్త :




చంద్రమండలంపై విక్రమ్ ల్యాండ్ చేరడం ద్వారా ఇస్రో అద్భుత విజయాన్ని భారతదేశంకు అందచేసి ప్రపంచదేశాల్లో సాంకేతికంగా శాస్త్రరంగాల్లో తిరుగులేని దేశంగా ఎదగడం ఎంతో గర్వకారణమని ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకటపతి అన్నారు. గురువారం మండలంలోని గూగుల్ పాఠశాలలో విద్యార్థులకు ఇస్రో సాధించిన చంద్రయాన్ విజయాన్ని పంచుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రయాన్ విజయం ద్వారా 196ప్రపంచ దేశాల్లో మొదటి దేశంగా ఎదగడం ఎంతో గర్వకారణం అన్నారు. 14రోజులపాటు చంద్రునిపై చేసే ప్రయోగాల వలన చంద్రమండలంపై గల రహస్యాలను వెతికి తీసి విలువైన సమాచారాన్ని భారత్‌కు ఇస్రో చేరవేస్తుందని అంతేగాకుండా ఆర్థికంగా ఎదగగలరని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వం సమాఖ్య స్పూర్తి ఈ విజయం నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంజిత్‌కుమార్, వెంకటేశ్వర్లు, మనోహరస్వామి, వెంకటేశ్వరరెడ్డి, అనిల్‌కుమార్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల ఎన్నికలో న్యాయం గెలిచింది : కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు బీరవెళ్ళి

నెల్లికుదురు, ఆగష్టు 24, ప్రభాతవార్త



అన్యాయం,అక్రమాలతో అసెంబ్లీ ఎన్నికలో గద్వాలలో బిఆర్ఎస్ అభ్యర్ది ఎన్నికపై హైకోర్టులో ఇచ్చిన తీర్పుతో అన్యాయంపై న్యాయం గెలిచిందని కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు బీరవెళ్ళి సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....గత ఎన్నికల్లో గద్వాల అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తప్పుడు అఫిడవిట్ ఇచ్చాడని పరిశీలించిన హైకోర్టు ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఎన్నిక చెల్లదని, బిజేపి అభ్యర్దిగా పోటీలో ఉన్న డికే అరుణను ఎమ్మెల్యేగా ప్రకటించడం శుభపరిణామం అన్నారు.హైకోర్టు ఇచ్చిన తీర్పుతో న్యాయం ఎక్కడైనా,ఎప్పుడైనా గెలుస్తుందనటానికి ఇదే నిదర్శం అన్నారు. అదేవిదంగా ఈ నెల 27న ఖమ్మంలో నిర్వహించే బిజేపి బహిరంగ సభకు కేంద్రమంత్రి అమిషా వస్తున్నందున బిజేపి కార్యకర్తలు,నాయకులు,ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కొమ్ములవంచలో ముస్లీం గ్రామశాక కమిటీ ఎన్నిక

నర్సింహులపేట, ఆగష్టు 24, ప్రభాతవార్త

మండలంలోని కొమ్ములవంచ గ్రామ ముస్లీం గ్రామశాక కమిటీ ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నికచేసినట్లు సంఘం బాద్యులు తెలిపారు. కాగ గ్రామశాఖ అధ్యక్షులుగా మహ్మద్ సబిద్ అహ్మద్, ఉపాద్యక్షులుగా ఖాజ మొహినొద్దీన్,ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ అమీర్ బాష, కార్యదర్శిగా మహ్మద్ షఫీలను ఎన్నుకున్నట్లు తెలిపారు.






# రాష్ట్రంలో వచ్చేది బిజెపి సర్కారే



**గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త**

వచ్చే సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి విజయఢంకా మోగించి అధికారంలోకి వస్తుందని మాజీ ఎంపి గరికపాటి మోహన్‌రావు, బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్‌లు అన్నారు. మండలంలోని మచ్చర్ల శివారులో ఉన్న హుసేన్‌నాయక్ స్వగృహంలో గురువారం నిర్వహించిన బిజెపి ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా బిజెపి జెండా ఎగురవేస్తుందన్నారు. నీళ్ల నిధులు నియామకాల పేరిట సాధించుకున్న తెలంగాణా రాష్ట్రాన్ని పాలిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం దోపిడికి పాల్పడుతున్నదని ఆరోపించారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి యువత భవితతో కెసిఆర్ ఆడుకుంటున్నారన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రంలోని నరేందర్‌మోడీ ప్రభుత్వం వేల కోట్ల నిధులు విడుదల చేస్తున్నదని, దీనిని బయటకు చెప్పకుండా సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా కెసిఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు. ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం గ్రామస్థాయి నుండి ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా కృషి చేయాలన్నారు. ఖమ్మం జిల్లాలో ఈనెల 27న నిర్వహిస్తున్న బిజెపి అమిత్‌షా బహిరంగ సభలో పెద్దెత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేసేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు మోతీలాల్, జిల్లా అధ ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు, మాజీ ఎంపి చాడ సురేష్‌రెడ్డి, గోవా ఎమ్మెల్యే కృష్ణ, జిల్లా ఇంచార్జి కట్ట సుధాకర్, యాప సీతయ్య, సింగారపు సతీష్, మెరెడ్డి సురేందర్, పాపారావు, చెల్పూరి వెంకన్న, వెంకటేశ్వర్లు, మురళి, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కుల కొరకు పోరాడుతా



### అందుకే రాజీనమా చేసి వచ్చా

**గంగారం, ఆగస్టు 24, ప్రభాతవార్త**

ఆదివాసీ ప్రజాసంఘాలు, ఆదివాసీ ఉద్యోగ సంఘాలతో కలిసి ఆదివాసీల హక్కుల కొరకు ఉద్యమిస్తానని టిడబ్లుటియు రాష్ట్ర అధ్యక్షుడు పొదెం కృష్ణప్రసాద్ అన్నారు. గంగారం మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐటిడిఎలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించి ఆనాటి నుండి నేటి వరకు ఒక పక్క ఉద్యోగం చేస్తూనే ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలపై పోరాడుతున్నానన్నారు. ఆదివాసీల హక్కుల కొరకు ఆవిర్భవించిన తుడుందెబ్బ తన ఉద్యమాలు ప్రారంభించినప్పటి నుండి అందులో క్రియాశీలకంగా పని చేస్తూనే ఆదివాసీ ఉపాధ్యాయుల సంక్షేమ కొరకు ఉద్యమించేందుకు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం (టిడబ్ల్యుటియు) రాష్ట్ర అధ్యక్షుడిగా భాధ్యతలు చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేసినట్లు తెలిపారు. తన సేవలను మరింత విస్తృతం చేసేందుకు ఇప్పుడు తన ఉద్యోగానికి రాజీనామా చేసి వచ్చానని వెల్లడించారు. ఇకనుండి నిరంతరం ఆదివాసీ ప్రజల హక్కుల కొరకు పోరాడుతూ ప్రజాసేవలో ముందుంటానని అన్నారు. ఈ సమావేశంలో ఎఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల సుమన్, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘ భవనానికి సిడిపి నిధులు



**గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త**

మండలంలోని సీతానాగారం గ్రామంలో గౌడ సంఘ భవనం నిర్మాణం కొరకు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తన సిడిపి నుండి నిధులు విడుదల చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. ఈమేరకు గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్య మంగీలాల్ సిడిపి నిధుల మంజూరు ఉత్తర్వులను గౌడసంఘ ప్రతినిధులకు అందజేసారు. అదేవిధంగా గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి కూడా సిడిపి నిధులు మంజూరు చేసినట్లు మంగీలాల్ తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘ భవన నిర్మాణం కొరకు అవసరమైన స్థల సేకరణను అదే రోజు పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్మోహన్‌రెడ్డి, యశ్‌పాల్‌రెడ్డి, రమేష్, యాదవరెడ్డి, డిఎస్ రమేష్, తోట వెంకన్న, వేణు, ఎల్లగౌడ్, మైదం రాజు, పరశురాం, మొగలగాని రాజన్న తదితరులు పాల్గొన్నారు.

**భూపతిపేట గ్రామంలో..**

మండలంలోని చిన్నఎల్లాపురం, వెంగంపేట, భూపతిపేట గ్రామాలకు చెందిన గౌడ గీతాకార్మికుల కొరకు భూపతిపేటలో గౌడ సంఘ భవన నిర్మాణం కొరకు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సిడిపి నుండి నిధులు విడుదల చేసిన ఉత్తర్వుల ప్రతులను గురువారం బిఆర్ఎస్ నాయకులు సంబంధిత గౌడ సంఘ భాధ్యులకు అందజేసారు. అదేవిధంగా చిన్న ఎల్లాపురంలో కల్వర్టు నిర్మాణం, కోబడ్‌తండాలో సిసి రోడ్డు నిర్మాణం కొరకు కూడా మంజూరు చేసిన సిడిపి నిధుల ఉత్తర్వుల ప్రతులను ఆయా గ్రామ సర్పంచ్‌లకు అందజేసారు. ఈ కార్యక్రమంలో కుందూరు శోభన్‌రెడ్డి, పెదకాసు కుమారస్వామి, సర్పంచ్ బాలునాయక్, విష్ణు, అశోక్, రాఘవరెడ్డి, శ్రీను, దుర్గయ్య, జనగాని శ్రీను,

## బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి

**గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్ భాస్కర్ డిమాండ్ చేసారు. మండలంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదోన్నతుల కొరకు ఉపాధ్యాయులు చాలా కాలంగా ఎదురు చూస్తున్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడంలో జాప్యం చేస్తున్నదన్నారు. జిల్లాలో జరిగిన వర్క్ అడ్జస్ట్‌మెంట్‌లో చోటు చేసుకున్న లోపాలను సవరించాలని డిమాండ్ చేసారు. పాఠశాలల్లో వెంటనే స్కావెంజర్లను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘ నాయకులు కృష్ణమూర్తి, ఎం భీముడు, హరిశంకర్, దేవేందర్‌రాజు పాల్గొన్నారు.

## మట్టెవాడ ఎహెచ్‌ఎస్‌లో హోమియో శిబిరం

**గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త**

మండలంలోని మట్టెవాడ గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో గురువారం హోమియో వైద ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు హోమియో డిస్పెన్సరీ వైదు ్యలు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా 300 మంది విద్యార్థులకు హోమియో మందులు పంపిణి చేసారు. కార్యక్రమంలో వైద్యాధికారి రజిత, సిబ ్బంది పాల్గొన్నారు.

## ములుగులో బీజేపిని గెలిపించాలి

### ఒరిస్సా ఎమ్మెల్యే నారాయణరావు

**కొత్తగూడ ఆగస్టు 24 ప్రభాతవార్త**

ములుగు నియోజక వర్గంలో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని ఒరిస్సా ఎమ్మెల్యే కోడూరు నారాయణరావు కోరారు. గురువారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షులు మునిందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలిపించి జెండా ఎగురవేయాలని, ములుగు ఎమ్మెల్యే దనసరి అనసూయ నేటి వరకు తన నిధులతో ఏ ఒక్క పని చెయ్యలేదని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ ఏమీ అభివృద్ధి చేసిందని ఓట్లు అడుగుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి.భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు నగరపు. రమేష్, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ. బలరాం, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి. కృష్ణ, పాలసీ రీసర్చ్ రాష్ట్ర ఇంచార్జి భూక్య.రాజునాయక్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య. జవహర్‌లాల్, నియోజక వర్గం నాయకులు పోరిక.ఉత్తమ్‌కుమార్, బీజేపీ గిరిజన మోర్చా వనబంధు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్, నియోజక వర్గం కో కన్వీనర్ భూపతి.తిరుపతి, గంగారం మండల అధ్యక్షులు జనగాం. వెంకన్న, మండల ప్రధాన కార్యధర్శులు యాదగిరి. మురళి, తోటకూరి. మధు,శివరామ్ నాయక్, బీజేవైఎం జిల్లా కార్యధర్శి వజ్జ రవి, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం.నరేష్, బీజేంవైఎం మండల అధ్యక్షులు కొట్టె. శ్రీను, సీనియర్ నాయకులు పెనుక. రామయ్య, సిరబోయిన.యాకయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



**కేసముద్రంరూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త**

పెంచిన దివ్యాంగుల పెన్షన్ చెల్లింపులకు లైన్‌క్లియర్ చేస్తూ సిఎం కెసిఆర్ చేసిన ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కెసిఆర్ ఫోటో ఉన్న ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసారు. ఈమేరకు గురువారం ఆ గ్రామ కూడలిలో అక్కడి దివ్యాంగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ తంతు నిర్వహించారు. దివ్యాంగుల పెన్షన్‌ను వెయ్యి రుపాయలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా ఈనెల నుండి చెల్లింపులకు చర్యలు చేపట్టడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, వృద్ధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటి ఎన్నిక

**కేసముద్రంరూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త**

మండలంలోని ధనసరిలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటి ఎన్నిక గురువారం నిర్వహించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు తెలిపారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా కొండ సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా లింగాల సుమన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా బోడ బాలు, బిసి సెల్ అధ్యక్షుడిగా శీలం ముఖేష్‌గౌడ్‌లు ఎన్నికైనట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామ యువజన కాంగ్రెస్ కమిటీలు కూడా వేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు దస్రునాయక్, ఎంపిటిసి బాలునాయక్, ఉపసర్పంచ్ బానోతు వెంకన్నల సమక్షంలో ఈ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికైన నాయకులు పార్టీ గెలుపు కొరకు కంకణ బద్ధులై పని చేయాలని నాగేశ్వర్‌రావు కోరారు.

## చంద్రయాన్ సక్సెస్‌పై విజయోత్సవం



**కేసముద్రం, ఆగస్టు 24, ప్రభాతవార్త**

చం ద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేసముద్రంలోని సెయింట్‌జాన్స్ హైస్కూల్‌లో గురువారం విజయోత్సవం జరుపుకున్నారు. ఈమేరకు పాఠశాల ఆవరణలో జాతీయ జెండాలను రెపరెపలాడించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇస్రో సాధించిన విజయం ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేసిందన్నారు. విద్యార్థులు పిన్నతనం నుండే ఒక లక్ష్యాన్ని కలిగిఉండాలని, ఆ కలలను సాకారం చేసుకునేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యయ బృందం పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి



**కేసముద్రం, ఆగస్టు 24, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్‌ను, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ ్యక్షుడు నేతకాని రాకేష్ డిమాండ్ చేసారు. ఈమేరకు కేసముద్రంలోని అంబేడ ్కర్ సెంటర్‌లో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాలం నుండి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ కింద ప్రభుత్వం రూ.3500 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, దీని వల్ల సంబంధిత విద్యా సంస్థల యాజనమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత విదా ్యర్థులకు ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్ చెల్లింపుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. వెంటనే బకాయిలను విడుదల చేసి విద్యార్థుల ఇబ్బందులు తొలిగించాలని లేకుంటే దశల వారీ ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో కెయు కార్యదర్శి కామగోని శ్రవణ్,

# ఇంటింటి సర్వేలో ఓటర్ల నమోదు పక్కాగా చేపట్టాలి

**మహబూబాబాద్, ఆగస్టు24, ప్రభాతవార్త**

ఇంటింటి సర్వేలో ఓటర్ల నమోదు పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి మాట్లాడుతూ.. ఇంటినెంబర్ లేని ఇండ్లలో ఉన్న ఓటర్లు నమోదు కొరకు పక్క ఇంటి నెంబర్‌తో నమోదు చేయాలన్నారు. మృతుల ఓటర్ల తొలగింపులో మరణ ధృవీకరన పత్రం ప్రతిపాదిక కాదని తెలిపారు. ప్రతిపోలింగ్ కేంద్రంలో 800ఓట్ల నుండి 1000ఓట్ల వరకు నమోదై ఉంటారని వారిలో కనీసం 30మంది అయినా 18సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదై కనిపించాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో 250కుటుంబాలకు సుమారు 800ఓట్లు పైగా ఉంటాయని ప్రతి ఓటు వివరాలు బిఎల్ఓ దగ్గర తప్పనిసరిగా ఉండాలన్నారు. దివ్యాంగుల ఓటర్లను గుర్తించి పోస్టల్ బ్యాలెట్ ధరఖాస్తు చేసినప్పుడు ధరఖాస్తుదారుని పేరు ఓటర్ల లిస్టులో తప్పనిసరిగా ఉండితీరాలన్నారు. ఈ నెల 21 నుండి సెప్టెంబర్ 19వరకు నెలరోజుల కాలపరిమితి ఉన్నందున ఇంటింటి ఓటరు నమోదు సర్వే పక్కాగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు హైమావతి, నర్మద, తహశీల్దార్లు, ఎంపిడివోలు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

### రెండవ విడత దళితబంధు వేగవంతం చేయాలి:కలెక్టర్

జిల్లాలో రెండవ విడత దళితబంధు పథకాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మండలాల వారిగా నివేధిక రూపొందించి ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు పరిశీలన అనంతరం అర్హులైన వారి నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సన్యాసయ్య, బలారాజు, సుధాకర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వద్దెవద్దు అన్న శంకర్‌నాయక్‌కు ఎలా ఇచ్చారు

## రగులుతున్న అసమ్మతి నేతలు.. సముదాయించిన ఎమ్మెల్సీ

**ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్**

మానుకోట ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు ఈ సారి సీటు ఇవ్వవద్దని గత రెండు నెలలుగా అసమ్మతి గళం విప్పినా అవ్వి ఏమి పరిగణలోకి తీసుకోలేదు అదిష్టానం. వీళ్లగోడుఅంతా చెవిటివాని ముందు శంకం ఊదిన మాదిరిగానే మిగిలింది.అదిష్టానం మరల తిరిగి శంకర్‌నాయక్‌నే అభ్యర్థిగా ప్రకటించడంతో అసమ్మతి నేతలు వక్కసారిగా భగ్గుమన్నారు. తమను శంకర్‌నాయక్ అనేక ఇబ్బందులకు గురిచేశాడని బిఅర్ఎస్‌లో ఉన్నా, తమను శత్రువులుగానే చూసాడని తిరిగి మరల శంకర్‌నాయక్‌కే టికెట్ ఎందుకు ఇచ్చారని ఇప్పుడు మా పిర్థితి ఏమిటని గురువారం ఈ అసమ్మతి నేతలంతా ఎమ్మెల్సీ తక్కెళ్ల పెల్లి రవిందర్‌రావు ముందు తమ గోడును వినిపించారు. తాము శంకర్‌నాయక్‌కు సహకరించే ప్రసక్తిలేదని తాము అనేక ఇబ్బందులకు గురిఅయ్యామని అనేక అరోపణలు ఉన్న శంకర్‌నాయక్‌కు ఎలా టికెట్ ఇచ్చారని ఇది సరైంది కాదని ప్రజలమద్దతు లేని అతనికి ఎందుకు టికెట్ ఇచ్చారని ప్రశ్నించారు. దాదాపు వందనుండి 150మంది వరకు నియోజకవర్గంలోని అన్ని మండలాలనుండి వచ్చినవారు ఎమ్మెల్సీని కలిసి శంకర్‌నాయక్‌కు సీటు ఇవ్వరాదని ఎవ్వరికి ఇచ్చినా గెలించుకుని కెసిఅర్‌కు కానుకగా ఇస్తామని అన్నారు.శంకర్‌నాయక్‌కు సీటు ఇవ్వరాదని శంకర్‌నాయక్ వ్యతిరేకులు బిఅర్ఎస్ నేతలు అన్ని మండలాలలో సమావేశాలు పెట్టి శంకర్‌నాయక్‌కు ఇవ్వరాదని బహిరంగంగానే తమ అసమ్మతిని తెలిపిన విషయం విదితమే.దీనికి తోడు యంపి అనుచరులు కూడా తమఅసమ్మతిని వ్యక్తపర్చుతున్నారు యంపి కవితకే ఈ సారి సీటు వస్తుందని అనుకుంటే కెసిఅర్ అందరి అంచనాలను పటాపంచలుచేసి వద్దుఅన్న శంకర్‌నాయక్‌నే అభ్యర్థిగా ప్రకటించడంతో శంకర్‌నాయక్‌ను వ్యతిరేకించేవారు జీర్ణించుకోలేక పోతున్నారు.అయితే ఈసందర్భంగా ఎమ్మెల్సీ రవిందర్‌రావు మాట్లాడుతూ మీ అవేదనను మీ బాదను తాను అదిష్టానం దృష్టికి తీసుకుని పోతానని అప్పటిదాక మీరు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని అవరమైతే అందరిని తీసుకునిపోయి అదిష్టానంతో మాట్లాడిస్తానని హమిఇచ్చారు.మానుకోటలో ఎగరాల్సింది గులాబి జెండానే అని తమ అబిప్రాయాలను వ్యక్తపర్చడం అనేది అందరికి హక్కుఉంటుందని ఇదే సమయంలోఅందరం అదిష్టానం చెప్పిన దానికి కట్టుబడి ఉండాలని అందుకే మీ అబిప్రాయాలను మీ అసమ్మతిని తాను నేరుగా కెసిఅర్ కెటిఅర్ దృష్టికి తీసుకుని పోతానని హమి ఇచ్చారు.మొత్తానికి ఈఅసమ్మతి నేతలు ఎమ్మెల్సీ మాటలకు కట్టుబడి ఉంటారో లేదంటే మరో నిర్ణయం తీసుకుంటారో అనేది వేచిచూడాలి.





# ప్రభుత్వ ఆసుపత్రికి పెరిగిన ఆధరణ

## మానుకోట ఆసుప్రతిలో పెరిగిన డెలివరీలు

## డియంహెచ్‌వో అంబరీష





**మహబూబాబాద్, ఆగస్టు24, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు తగినన్ని సౌకర్యాలు కల్పించడంతో మానుకోట ఆసుపత్రిలో డెలివరీల శాతం గణనీయంగా పెరిగింది. ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగించడంలో వైద్యులు సఫలీకృతులయ్యారని డియంహెచ్‌వో అంబరీష అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అనుభవం ఉన్న వైద్యులతో నార్మల్ డెలివరీలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నిరకాల పరికరాలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెరుగుతున్న డెలివరీలు సర్కారు వైద్యసేవలపై ప్రజల్లో ఎంత విశ్వాసం ఉందో అర్థమవుతుందన్నారు. గత యెడాదిలో జిల్లాలోని ప్రభుత్వ దవాఖానాల్లో 10407 ప్రసవాలు జరుగగా అందులో 2938నార్మల్, 7469సిజెరియన్ ఆపరేషన్‌లు జరిగినట్లు తెలిపారు. కాగా ఈ యేడాది కేవలం నాలుగు నెలల్లోనే 2972ప్రసవాలు జరుగగా 877నార్మల్, 2095సిజెరియన్ ఆపరేషన్‌లు జరిగాయన్నారు. ఆగస్టు నెలలో 1వ తేదీ నుండి 21వ తేదీ వరకు మొత్తం 338ప్రసవాలు జరుగగా 103నార్మల్, 235సిజెరియన్ ఆపరేషన్‌లు జరిగినట్లు తెలిపారు. అయితే ఈ యేడాది అత్యధికంగా నార్మల్ డెలివరీలు అయ్యేవిధంగా కృషిచేస్తామని డియంహెచ్‌వో తెలిపారు. ఖర్చులేని వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేటన ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పోరేట్ వైద్యం అందించడం జరుగుతుందని గ్రహించిన ప్రజలు ప్రభుత్వ వైద్యంపై నమ్మకంతో ధైర్యంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్నారని అన్నారు.

# ఆదివాసీ బిడ్డకు డాక్టరేట్

**గార్ల, ఆగస్టు24 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్లం అద్యాపకురాలుగా, ప్రధానాచార్యులుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఆదివాసీ బిడ్డ ఆరేం నరసమ్మ డాక్టరేట్ పొందింది. హర్యానా ఎన్ఐఐఎల్ యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో డాక్టర్ లేకేష్‌సింగ్ పర్యవేక్షణలో ఎ కంపారేటివ్ ఎనాలిసిస్ ఆఫ్ రూరల్ అండ్ అర్బన్ వ్యాల్యూస్ ఇన్ కాంటెంపరరీ ఇండియన్ ఇంగ్లీష్ ఫిక్షన్ అనే సిద్దాంత గ్రంధానికి డాక్టరేట్ ప్రధానం చేశారని ఆమే తెలిపారు. డాక్టరేట్ పొందడాన్ని కళాశాల అద్యాపకులు హర్ష వ్యక్తం చేస్తు శాలువాలతో అభినందించారు. ఈకార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది డాక్టర్ బి. లక్ష్మణరావు, డాక్టర్ డి.చార్లీ, షేక్ అజిత్, డాక్టర్ జి. సుందరయ్య, ఎ.రాజేష్, టి.సాయికుమార్, డి.వెంకన్న, ఎండి అరుణ్ రషీద్, తదితరులున్నారు.

# రావుపద్మ అరెస్ట్ సరైంది కాదు

**ఐనవోలు,ప్రభాతవార్త**

బిజెపి పార్టీ హన మ్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ అరెస్ట్ సరైంది కాదని భాజపా హన్మకొండ జిల్లా కార్యదర్శి గుండెకారి కోటేశ్వర్‌రావు అన్నారు.గురువారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.స్తానిక ఎమ్మెల్యే పోలీసులను అడ్డుపెట్టుకొని దౌర్జన్యంగా భాజపా జిల్లా అధ్యక్షురాలు రావుపద్మను అరెస్ట్ చేయించడం హేయమైన చర్య అన్నారు.ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను బట్ట బయలు చేస్తుందని అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.పోలీసులను అడ్డుపెట్టుకొని రాజకీయలు చేస్తున్నారని మండిపడ్డారు.ఎమె మ్మెల్యే చేసే కుట్రలు ప్రజలు గమనిస్తున్నారన్నారు.రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**ఐడిఓసి సుందరీకరణ పెండింగ్ పనులు పూర్తి చేయాలి**

**సెప్టెంబర్ 8న సిఎం కేసిఆర్ చేతుల మీదుగా ఐడిఓసి ప్రారంభం**

**సమీకృత కలెక్టరేట్ నిర్మాణంపై రివ్యూ నిర్వహించిన కలెక్టర్**



**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

జిల్లాలో నిర్మిస్తున్న సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత ఆర్అండ్‌బి అధికారులను, కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా స్థానికంగా నిర్మాణం అవుతున్న సమీకృత కలెక్టరేట్ పనులను, కలెక్టర్ పరిశీలించి, కలెక్టరేట్ నిర్మాణం, సుందరీకరణపై రివ్యూ నిర్వహించారు. 15ఎకరాలలో 59కోట్ల 45లక్షల వ్యయంతో ప్రభుత్వం సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం చేపట్టిందని, నిధులకు సమస్యలు లేనందున పనులలో వేగం పెంచాలని, అవసరమైన మేర అదనపు కార్మికులను ఏర్పాటు చేసి త్వరితగతిన యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని సూచించారు. సెప్టెంబర్ 8న సిఎం కేసిఆర్ చేతుల మీదుగా సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారంభం ఉంటుందని, సిఎం కేసిఆర్ పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ నిర్మాణ చివరి దశ పనులు, కలెక్టర్ సుందరీకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని కలెకటర్ అన్నారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ రెవెన్యూ పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సమీకృత కలెక్టరేట్‌లో అవసరమైన ఫర్నీచర్ ఏర్పాటు కోసం సిపిఓ చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ అంతర్గత డెకరేషన్ సంబంధించి కలెక్టరేట్ పరిపాలనాధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమీకృత కలెక్టరేట్‌లో ఆడియో విజువల్ పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని సీసీటీవి కేంద్రాల ఏర్పాటు చేయాలని, ల్యాండ్ స్కేపింగ్ పనులు, గార్డెనింగ్ పనులు ఆగష్టు 31 నాటికి పూర్తి చేయాలని, దీనినే జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి హార్టికల్చర్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. సిఎం కేసిఆర్ పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్‌లో జిల్లాకు సంబంధించిన ఫోటో గ్యాలరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సంబంధిత పనులు త్వరగా జరిగేలా చూడాలని, నీటి సరఫరా పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో రోడ్ల నిర్మాణం పూర్తి కావాలని శాఖల వారీగా నేమ్ బోర్డ్స్ పార్కింగ్ బోర్డ్స్ ఇతర ఏర్పాట్లు ఫర్నీచర్ ఏసీల బిగింపు లిఫ్ట్‌లో తదితర అంశాలు వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులపై ప్రతి రోజు రివ్యూ నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సకాలంలో పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, గుత్తేదారు, తదితరులు పాల్గొన్నారు.